అమ్మ ఆదర్శ పాఠశాలల తుది దశ పనులను

## త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి



9లో.. హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 29, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




# పత్తికి విపత్తు

నిరంతర వర్షాలతో తెగుళ్ల భారిన పత్తి పంట

భారీగా తగ్గిన దిగుబడులు

నష్టాల భారిన రైతులు

**నర్సంపేట, ప్రభాతవార్త:** తెల్లబంగారం మా ఇంట సిరులు కురిపిస్తుందనే నమ్మకంతో నర్సంపేట డివిజన్ రైతాంగం ఈ ఏడు కూడా పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేసింది. ప్రతి సంవత్సరం లాగే అన్ని రకాల పంటలు సాగు చేసిన విధంగానే పత్తి పంటను కూడా సాగు చేశారు. కాగా ప్రారంభంలో పత్తి పంటకు అనుకూల వాతావరణం ఉన్నప్పటికి తీరా పూత, కాత వచ్చే సమయానికే రోజుల తరబడి వర్షాలు కురుస్తుండటంతో పత్తి పంటల్లో అధిక నీరు నిలిచి వేరు కుళ్లిపోవడంతో పంటంతా ఎర్రబారి ఎండాకు తెగుళ్లు వచ్చింది వచ్చి పోయే వర్షాలకు పూత గంజర రాలిపోవడం కాచిన కొద్దిపాటి కాయలు నల్లబారి మురిగి పోయాయి.

దీంతో రైతులు తీవ్రంగా నష్టానికి గురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పంట బాగుంటే ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. అలాంటిది ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతాంగం పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అని దిగాలు చెందుతున్నారు. ఈ సంవత్సరం డివిజన్ వ్యాప్తంగా పంటల సాగు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెన్నారావుపేట మండలంలో 9972 ఎకరాలు, దుగ్గొండి మండలం 12143, ఖానాపురం 3184, నల్లబెల్లి 9222, నర్సంపేట 7597, నెక్కొండ 19985 ఎకరాలలో సాగు చేశారు.

2 లో..





# పైసల్లేవ్!

ఆర్థిక సమస్యలతో సతమతమౌతున్న.. పంచాయతీ కార్యదర్శులు

పేరుకే ప్రత్యేక అధికారులు..

ఆర్థిక భారమంతా కార్యదర్శులపైనే

గ్రామాల్లో ఫాగింగ్, బ్లీచింగ్, తడిపొడి చెత్త తరలింపు

నిధులకోసం ఎదురు చూపులు

దసరా పండుగ పైసలెలా.. అని తలలు పంటుకుంటూ చెప్పుకోలేక, మొత్తుకోలేక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు



**నెల్లికుదురు, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల్లో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. సర్పంచ్‌లు ఉన్నప్పుడు గ్రామాల్లోని పలు సమస్యలు వీధిలైట్లు, పారిశుధ్ధ్యం, పండుగలు, నీటి సరఫరా, చెత్త సేకరణ ఇలా ఒకటేమిటీ గ్రామాల్లో ఏ సమస్య ఎదురైనా, ఇంకే సమస్య ఎదురైనా ముందుగా గుర్తుకొచ్చేది సర్పంచ్. సర్పంచ్‌కు ఫోన్‌చేశాం, ఈ రోజు పనులు చేపిస్తామన్నారు, కానీ పనులు చేపట్టలేదు, పనులు చేపిస్తున్నారు..

2 లో..

# నక్సల్స్ అంటూ బెదిరించి డబ్బులు వసూలు



8లో..

**చిన్నగూడూరు, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామానికి చెందిన సుధగాని వెంకటయ్య పడుకున్న సమయంలో అర్ధరాత్రి తలుపులు కొట్టి ఇంటి లోపలికి వచ్చి తమ దగ్గర ఉన్న తుపాకితో బెదిరించి ఇంట్లో ఉన్న రూ.35వేలు తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.

# పత్తికి విపత్తు





మొదటిపేజీ తరువాయి

ఒక్కో ఎకరానికి విత్తనాలు మొదలుకొని దుక్కి చదును విత్తనాలు విత్తడానికి కలుపు మందు పురుగు మందులు పిచికారి మందులను ఇప్పటికే ఎకరాకు రూ. 20 వేలకు పైగా పెట్టుబడి అయింది. ఇటీవల నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా పంటంతా ఎండిపోయే పరిస్థితులు వస్తున్నాయి. దీనికి తోడు కాయలో గులాభి రంగు పురుగు సైతం ఆశించినట్లు రైతులు వాపోతున్నారు. ఒకటి, రెండు తడువలు పత్తిని తీసి దాని స్థానంలో మొక్కజొన్న పంట వేయడానికి రైతులు సిద్ధం అవుతున్నారు.

### పంటలో నీటి నిల్వాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలి: ఏవో కృష్ణకుమార్....



నిత్యం వర్షాలు కురుస్తున్నందు పత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాల్వలు చేసి నీటిని బయటికి తీసివ్తే మొక్కలు చనిపోయే అవకాశం ఉండదని స్థానిక వ్యవసాయాధికారి కృష్ణకుమార్ తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలో అధిక వర్షాల వలన ఎండుతెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. తెగుళ్ల నివారించడానికి సీవోసి మూడు గ్రామాలు కార్బన్‌డిజం 1 గ్రాము, ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వద్ద పంపు నాగలి తీసి తెగులు ఆశించిన మొక్కలతో పాటుగా ఆరోగ్యంగా ఉన్న మొక్కల మొదళ్ల వద్ద పోయాలన్నారు. ఆకుపచ్చ తెగుళ్లతో పాటు కాయకుల్లు తెగుళ్ల ఆశించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అధిక వర్షాలు చిరుజల్లులు, గాలిలో తేమశాతం ఉన్నప్పుడు పత్తిలో తెగుళ్ల అధికంగా ఆశిస్తాయన్నారు. కాయకుల్లు తెగులు నివారణకు ఆకుపచ్చ తెగుల నివారణకు కార్బన్‌డిజంతో పాటు మాన్సో చెక్ 500 గ్రాములు, ట్రైఫ్లాజిస్టోబిన్, టెబుపోనజన్ 80 గ్రామాలు ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా కాపర్ యాక్సి ఫ్లోరైడ్ 600 గ్రాములు, సెప్టోమైసిన్ సల్ఫేడ్ 60 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేస్తే కాయ కుల్లు తెగుళ్లను నివారించవచ్చన్నారు. వాతావరణ పరిస్థితుల బట్టి రైతులు చట్టరిత్య చర్యలు చేపడితే పంటలు రక్షించుకోవచ్చని తెలిపారు.

# పైసల్లేవ్!

మొదటిపేజీ తరువాయి

, సర్పంచ్‌తో చెప్పినా పంచాయతీ కార్యదర్శి పనులు చేయించడం లేదు, లేదా వెంటనే పనులు చేయించారనే మాటలు గ్రామాల్లోని ప్రజలనుండి వచ్చే మాటలు. పనులు చేయాలంటే ప్రతి పని ఖర్చుతో ముడిపడి ఉన్నందున గ్రామపంచాయతీలో నిదులు ఉన్నా, లేకున్నా ప్రజలు నాకు ఓటు వేశారు, పనులు చేయకుంటే పరువుపోతుందనే గౌరవానికి తలొగ్గి అప్పొసప్పొ తెచ్చి సర్పంచ్‌లు పనులు చేపించేవారు, సంబందిత బిల్లులు వచ్చినా.. రాకున్నా వారే భాద్యులుగా ఉండేవారు. కానీ సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ఫిబ్రవరి 2024నుండి అనగా తొమ్మిది నెలలుగా సర్పంచ్ లేకపోవడంతో గ్రామాల ఆలనా, పాలనా, పనులు, పారిశుద్ధ్యం ఏమాత్రం ప్రజలకు లోటురాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందే ప్రత్యేక అధికారుల పాలన వ్యవస్థ. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామానికి పంచాయతీ కార్యదర్శితో నాటు ప్రత్యేక అధికారిని ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో సర్పంచ్ స్ధానంలో పాత్ర పోషించడానికి నియమించిన ప్రత్యేక అధికారులే గ్రామంలో వచ్చే వివిద పనులకు అయ్యే ఖర్చులను తెచ్చిపెట్టి బిల్లుల ద్వార సర్పంచ్‌లు తీసుకున్నట్లు గ్రామపంచాయతీనుండి బిల్లులు తీసుకోవాలని,పనులను మాత్రం పంచాయతీ కార్యదర్శుల ద్వార చేపించాలి.కానీ ఇందుకు బిన్నంగా నేడు మండలంలోనే కాదు ఏజిల్లాలోచూసినా పనులు చేపించడం,పనులకు అయ్యే ఖర్చులను కూడ అయా గ్రామపంచాయతీల పంచాయతీల కార్యదర్శుల నెత్తిన పెట్టి,ప్రత్యేక అధికారులు మాత్రం చేతులు దులుపుకుంటు ఉండటం,దీనితో విదిలేక పొద్దున లేస్తె గ్రామప్రజలతో ఉండాల్సింది పంచాయతీ కార్యదర్శి కనుక తన,తన ఇంటి ఇబ్బందులను పక్కనబెట్టి వచ్చిన జీతం,పొను అప్పులు చేసి గ్రామాల్లో వీదిలైట్లు,పారిశుద్ద్యం,పండుగలు,నీటి సరఫరా,చెత్త సేకరణకు డిజిల్ ఖర్చులు పెడుతు జేబులు ఖాళీ చేసుకుని ఇబ్బందులు పడ్తున్నామని మండలంతోపాటు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇవియే కాకుండా అడపా,దడపా వచ్చే గ్రామ పండుగలు ఆగష్టులో వచ్చిన భోనాలు,త్వరలో రాబోతున్న బతుకమ్మ,దసరా ఉత్సవాల ఏర్పాట్లకు లైట్ల నిర్వాహణ,డిజేలు తదితర ఖర్చులు ఇలా చెప్పుకోలేనివి అనేకం ఉన్నామని బిల్లులు రాక ఇబ్బందులు పడ్తున్నామని,15వ పైనాన్సు నిదులు వస్తే అవి ట్రాక్టర్ కిస్తిలు,విద్యుత్ బిల్లు,సిబ్బంది జీతాలకే సరిపోవడం లేదని,మేము పెట్టిన పెట్టుబడి బిల్లులు రాక,వచ్చినా జీతాలు చాలక అప్పులు తెచ్చి పెట్టడంతో తమతమ కుటుంబాల పోషణ బారంగా మారిందని పలువురు వాపోతూ..కొద్ది రోజుల్లో బతుకమ్మ,దసరా పండుగలు సమీపిస్తున్నందున,ఏర్పాట్లకు పైసలేలా అని తలలు పంటుకుంటూచెప్పుకోలేక,మొత్తుకోలేక ఇబ్బందులకు గురౌతున్న పరిస్దితి పంచాయతీ కార్యదర్శుల్లో నెలకొంది.

### 15వ పైనాన్సు నిదులు వస్తున్నాయి,గ్రామాల్లో పనులు మాత్రం చేస్తున్నారు ః ఎంపిడిఓ బాలరాజు



సర్పంచ్‌లు దిగిపోయిన్పటినుండి ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీల పాలన కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో వివిద పనులు చేపించడానికి పంచాయతీ కార్యదర్శులు ఖర్చులు పెట్టి ఇబ్బందులు పడ్తున్నట్లు మా దృష్టికి వచ్చింది.ఏది ఏమైన ఖర్చులు పెట్టిన బిల్లులన్నీ రాలేదు.కేవలం 15వ పైనాన్సు నిదులు మాత్రం వస్తున్నాయ అవి ట్రాక్టర్ కిస్తిలు,విద్యుత్ బిల్లు,సిబ్బంది జీతాలకు ఇవ్వగా మిగిలితే వాడుకోవాలని,ఇటీవల సిబ్బంది జీతాల ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌ను విడుదల చేసిన క్రమంలో జీతాలు చెల్లించాం,ప్రస్తుత సిబ్బంది జీతాల పెండింగ్,గ్రామపంచాయతీ ఖర్చులపై నివేదిక అడగగా అందచేశాం త్వరలో బిల్లులను ప్రభుత్వం చెల్లించే అవకాశం ఉందనేది సమాచారం.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి

### జిల్లా పరిషత్ సీవో చంద్రశేఖర్

గుండాల, ప్రభాతవార్త:

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా పరిషత్ సివో చంద్రశేఖర్ పిలపునిచ్చారు. శనివారం గుండాల మండలంలో ఆయన పర్యటించారు. ముందుగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో బాగంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండలంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. గుండాల గ్రామపంచాయితీ వారు ఏర్పాటు చేసిన పూల పడవను ఊరచెరవులో వదిలారు. గుండాలలో ఏకోబ్రిక్‌తో నిర్మిస్తున్న గద్దెను పరిశీలించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛత వల్ల జరిగే లాభాల, నష్టాను వివరాఇంచారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని ఫలితంగా ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2 గాందీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంల మండల అభివృద్ధి అధికారి శాంసుందర్‌రెడ్డి, ఏపీ రవితేజ, ఉపాధిహామీ అధికారులు గ్రామపంచాయితీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య పాఠశాల నూతన భవన సముదాయంను పరిశీలించిన డీపీవో

### అక్టోబర్ 2న ప్రారంభానికి సన్నాహాలు...

కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ః



సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని అవినబోడు గ్రామంలో ఐటీడీఏ రూ. 35కోట్ల నిధులతో చేపట్టిన నిర్మాణపు పనులు పూర్తియ్యాయి. కాగా ఏకలవ్య పాఠశాల నూతన భవన సముదాయం ప్రారంభానికి సంబంధించిన శనివారం జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత అధికారులు సందర్శించి పాఠశాల భవనాలను పరిశీలించారు. అక్టోబర్ 2న జిల్లా కలెక్టర్ ప్రారంబించే విధంగా జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. వాటర్ విద్యుత్ ఇతర సౌకర్యాలను పరిశీలించడంతో పాటు స్వల్ప పనులు ఏమైనా ఉంటే పూర్తి చేసేలా సంబంధిత కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. అదే విధంగా పాఠశాలకు సంబంధించి డాక్యుమెంట్లను భవనాన్ని గ్రామ పంచాయితీకి అప్పగించేలా చర్యలు చేపట్టారు. అదే విధంగా విద్యార్దులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత తరగతి గదులు మౌలిక వసతులు ఇతర ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో రవీంద్రప్రసాద్, రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ భూక్యా రమణ, పంచాయితీ కార్యదర్శులు కొండపల్లి అనిల్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

కరకగూడెం,ప్రభాతవార్తః

విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరాచారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చందులాల్ పాఠశాల సమయంలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా వీడియోలు చూస్తున్న ఓ వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సదరు ఉపాధ్యాయుడుపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వేటు పడింది.

# రీజినల్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

ఇల్లెందు అర్భన్, ప్రభాతవార్త:



ఇల్లెందు సింగరేణి ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి క్రీడాపోటీలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. శనివారం సింగరేణి క్రీడావైదానంలో మణుగూరు, ఇల్లెందు ఏరియాల స్థాయి క్రీడల ప్రారంభంలో బాగంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఒత్తిడి నుంచి దూరం కావచ్చని, శరీర దారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రోజు వారి విధులతో బాగంగా ప్రతి రోజు అర్థగంట తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగుల సంక్షేమంకై క్రీడలను నిర్వహిస్తుందన్నారు. యువ ఉద్యోగులు క్రీడలపై ఆసక్తిని కనబరిచి ఏరియాకు మంచి పేరును తీసుకురా వాలన్నారు. మొదటి రోజు లాన్ టెన్నీస్, బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిథ్య సంఘం నాయకులు యాదగిరి, క్రీడల గౌరవకార్యదర్శి సాయిస్వరూప్, సమన్వయకర్త రమేశ్‌సింగ్ పాల్గొన్నారు.

# గోవులను తరలిస్తున్న డీసీఎం బోల్తా

## - 13గోవులు మృతి



**పాలకుర్తి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో వావిలాల గ్రామ శివారు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని మూలమలుపు వద్ద తొర్రూరు వైపునుంచి పాలకుర్తికి పశువుల లోడుతో వెళ్లుతున్న టీఎస్ 07 యుకె 4461నంబరుగల డీసీఎం వ్యాన్ బోల్తాపడిన సంఘటనలో కొన్ని పశువులు మృతిచెందగా మరికొన్ని పశువులు గాయాలతో బయటపడిన సంఘటన శనివారం తెల్లవారుజామున నెలకొంది. ఈసందర్భంగా సంఘటన జరిగిన స్థలానికి ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. వారు తెలిపిన వివరాల మేరకు... డీసీఎం వ్యాన్ బోల్తాపడిన సంఘటనలో అందులో తరలిస్తున్న పశువులలో 13పశువులు మృత్యువాతపడగా మిగతా 38పశువులలో కొన్నిగాయాలపాలైనట్లు తెలిపారు. ఈసందర్భంగా వాటికి ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం పాలకుర్తి మండలకేంద్రంలోని గోశాలకు తరలించినట్లు తెలిపారు. కాగా సంఘటనలో డీసీఎంను పరిశీలించి చూడగా అది కర్ర చెక్కలతో పేర్చి పశువులను కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నదని, అదే క్రమంలో సదరు డీసీఎం నడిపిన వ్యక్తి అందులో స్థాయికి మించి పశువులను ఇరుకుగా వాటికి ప్రాణహాని కలిగే విధంగా అందులో ఎక్కించుకుని తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లుతుండగా డీసీఎం వ్యాన్ బోల్తాపడడంతో సంఘటన స్థలం నుంచి పారిపోయినట్లు తెలుస్తుందన్నారు. పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తు తన వాహనాన్ని నిర్లక్షనయంగా నడిపి వాహనాన్ని బోల్తాపడేసి 13మూగజీవాల మరణానికి కారణమైన డీసీఎం డ్రైవర్‌పై కేసునమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడిగా రమేష్

**నల్లబెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడిగా మండలంలోని రుద్రగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తాను పిఆర్‌టియు తెలంగాణ శాఖ సభ్యత్వం సేకరించి రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడిగా తను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతను అప్పగించినందుకు గాను ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగీత, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దస్రు, మండల కార్యదర్శి శోభ తదితరులు పాల్గొనగా వారికి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వామని సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయల గ్యాస్ సబ్సిడికి సంబంధించిన అర్హత గల లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగ అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని 534మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, బీసీ సెల్ అధ్యక్షుడు అడిచర్ల శ్రీనివాస్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరి రాజసాహెబ్, ప్రధాన కార్యదర్శి వక్కల యోగేశ్వర్, అడుప రాజు, దండెం రాజేష్, నాగేంద్రబాబు, గ్రామైఖ్య సంఘం గ్రామ అద్యక్షురాలు కుసుంబ ప్రవళిక, రాజిరెడ్డి, సాంబమూర్తి, రాజేష్, సుమన్, కుమారస్వామి, లింగమూర్తి, బాబురావు, ఆదిరెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దుగ్గొండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ములు కనూరి సారంగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని భార్య లక్ష్మి, కుమారుడు సందీప్‌లను పరామర్శించి నాయిబ్రాహ్మ సేవా సంఘం మండల శాఖ అధ్యక్షుడు యాదగిరి సుధాకర్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో కోశాధికారి యాదగిరి మధు, కార్యదర్శి పుట్టపాక రాజేందర్, కమిటీ సభ్యులు యాదగిరి సమ్మయ్య, సుదర్శన్, నాగరాజు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### -తహసీల్దార్ కృష్ణ

**నల్లబెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేదించి సమాజహితం కోసం పర్యావరణాన్ని రక్షిద్దామని తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామ పంచాయతి పరిధిలో స్వచ్ఛత హైసేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా స్థానిక పంచాయతీ కార్యదర్శి రజిత, ప్లాస్టిక్ బాటిల్స్‌తో తయారు చేసిన సెల్ఫిపాయింట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకాధికారి తహసీల్దార్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిత్యజీవితంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్ వాడకం, భారీగా పెరిగిపోయిందని దీంతో వాతావరణ సమతౌల్యత దెబ్బతినడం మానవాళి, జంతు జీవనం అనారోగ్యం పాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తినే వంట పాత్రలు, తాగే పాత్రలలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మట్టి, పింగాని, గాజులు, రాగి, స్టీల్ పాత్రలను ఉపయోగించుకోవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూళించినట్లయితే ఆరోగ్య గ్రామం నుండి ఆరోగ్య దేశంగా దేశం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే ప్రకృతి వైపరిత్యాలు అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛత హైసేవా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, గ్రామైఖ్య సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ బలోపేతం చేయాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన సిపిఎం పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోరబోయిన కుమారస్వామి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు భూక్య సమ్మయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, మండల కార్యదర్శి బొల్ల సాంబయ్య, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, తొగర్రాయి గ్రామ కార్యదర్శి చెల్పూరి మొగిళి, గిర్నిబావి కార్యదర్శిగా కొంగరబోయిన నర్సింహస్వామి, యార కుమారస్వామి, కటకం సాంబమూర్తి, బ్రహ్మాచారి, చెల్పూరి మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



నేటి రోజుల్లో ఆర్థిక అభివృద్ధితో పాటు మహిళలు ఆరోగ్యవంతులుగా ఉండడం ఎంతో ముఖ్యమని నర్సంపేట ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 14వ వార్షిక మహాసభను సమైక్య అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వార్షిక జమా పద్దతులను, కార్యదర్శి మమత ప్రవేశపెట్టారు. కోశాధికారి ముంజ లక్ష్మి, ఆధాయ వ్యయాలను వివరించడం జరిగింది. ఈ సంవత్సరం మొత్తం టర్నోవర్, 49లక్షల 33వేల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, మిగులు ఆదాయం 388822 రావడం జరిగిందని ఉపాధ్యాయురాలు సుజాత తెలిపారు. ముఖ్య అతిథిగా సిడిపివో పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛత సేవ పోషణ అభియాన్ మాసోత్సవం, సందర్భంగా ప్రతి మహిళ ఆరోగ్యము, పోషన పట్ల అవగాహన కలిగి ఉండాలని, నవజాత శిశువు నుండి మంచి ఆరోగ్యకరమైన దేశాన్ని నిలపడంలో మహిళలు పాత్ర వహిస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, మహిళా సంఘాలు, సమన్వయంతో పేదల అభ్యున్నతి కోసం ఆరోగ్యంతో పాటు ఆదాయాలను సమకూర్చుకుంటూ ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, వైద్యాధికారి సరోజ, ఎంపివో శ్రీధర్‌రాజు, డీపీఎం దయాకర్, ముక్కెర ఈశ్వర్, అంగన్వాడీ సూపర్వైజర్లు రాధ, సీసీలు కట్టయ్య, మంజుల, సుజాత, శ్రీలత, సమైక్య సిబ్బంది రజిత, ఉమ పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛత సేవ పోషణ అభియాన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిండి వంటలు, రాగులు, సజ్జలు, కొర్రలు వాడితో మిఠాయిలు రకరకాల పోషక ఆహారాలు ఉన్నటువంటి కూరగయాలను వంటకాలను ప్రదర్శించారు.

## మండల స్థాయి కళోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

**కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

కాటారం మండలానికి చెందిన తెలంగాణ సోషల్ వేల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళశాల విద్యార్థినీలు కాటారం మండల స్థాయిలో నిర్వహించిన 2024కళోత్సవాల వేడుకలో జడ్పీహెచ్ఎస్ కాటారంలో జరిగిన సాంస్కృతిక కళాత్మక ఆటపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు మార్తా(వోకల్‌సోలో), దమయంతి(స్టోరిడేల్లింగ్) ఆయా విభాగాల్లో గెలుపొందినట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైనట్లుగా జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్, కన్వీనర్ తదితరులు ప్రకటించారు.

# దోమలు కుట్టకుండ పుట్టకుండ చూసుకోవాలి

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-ఇంటింటా జ్వర పరీక్షలు నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది**

**-గోపాలపూర్, అంకుషాపూర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం**



కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

దోమలు పుట్టకుండ కుట్టకుండ ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒకరు అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతల గరించి తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు ధరి చేరవని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గోపాలపూర్ గ్రామంలో ఆరోగ్య శిభిరంను నిర్వహించారు. వైద్య ఆరోగ్య శిభిరంలో గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఇంటింటికి గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా డ్రైడే పాటించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని తెలిపారు. దోమ తెరలు వాడాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ జ్వరం అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తను గాని వెంటనే సంప్రదించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ఉచితంగానే చేయబడతాయని తెలిపారు. కావున ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛతామి సేవా కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వందన, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ టి.సమ్మయ్య, అంకుషాపూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ నవ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం పి.రజిత, కె.రజిత, ఆశా వర్కర్ కె.లక్ష్మీ, సరిత, సంధ్య, జ్యోతి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నూతన విద్యావిధానంలో సులభతరంగా బోధించాలి

**-మహదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి**

**-అంకుషాపూర్‌లో ఘనంగా పోషణ మాసోత్సవాలు**

కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



నూతన విద్యావిధానంలో సులభతరంగా బోధించాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. అదేవిధంగా సిసిఈ దే(పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య) సూపరవ్‌వైజర్ శివరాణి ఆధ్వర్యంలో కొత్తపల్లి, అంకుషాపూర్ గ్రామాలలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిడిపిఓ రాధిక రెడ్డి పాల్గొని మాట్లాడారు. తల్లులకు, గర్భిణీలకు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనత నివారించాలి అని అన్నారు. చిరుధాన్యాలు రోజు వారి ఆహారంలో భాగంగా చేకోవాలని వివరించారు. పిల్లలకు ప్రీ స్కూల్ విద్య ఎంత అవసరమో ఊతన విద్యా విధానంలో పిల్లలకు సులభతరంగా అర్థం అయ్యే విధంగా సెలబస్‌ను రూపొందించడం జరిగింది.అనంతరం శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ శివరాణి,కార్యదర్శి ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ టీచర్స్ ఫహెదాబేగం, శ్రీలత, హైమవతి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు గురుకు విద్యార్థుల ఎంపిక

కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



జాతీయ స్థాయి హ్యాండ్‌బాలన పోటీలకు కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలురకు చెందిన విద్యార్థులు ఈనెల 14నుండి 16వరకు వరంగల్ జిల్లా జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో కరీంనగర్ జట్టు తరపున కాటారం గురుకులం క్రీడాకారులు బి.అజయ్, ఎల్.చరణ్ ఇద్దరు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి వచ్చే నెల 2నుండి 5వరకు తెలంగాణలోని హైదరాబాద్‌లో జరిగే(హెచ్ఎఫ్ఐ)జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు, బాసరవేణి లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.ప్రభాకర్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పిడి మహేందర్, పిఇటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకంక్షలు తెలిపారు.

## పోషక పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి

**-ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

మహాముత్తారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని ప్రేమ్‌నగర్, జీలపల్లి, లింగాపూర్, సింగంపల్లి (పికె), నిమ్మగూడెం గ్రామాలలో గల అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు పోషక పదార్థాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈసిసిఈ(పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య) గురించి తెలియజేశారు. అదేవిధంగా పిల్లలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయాలతో పాటు పప్పుదినుసులతో మంచి పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రేమ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ ప్రమీల, గ్రామ క్యార్యదర్శి, ఏఎన్ఎం సులోచన, ఆశా వర్కర్ సుజాత, గ్రామస్థులు, మహిళలు, గర్భిణీలు బాలింతలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపాద స్మారక డిపిఎల్-9 మెగా క్రికెట్ టోర్నమెంట్‌ని వారు ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు వారి తల్లిదండ్రులు కూడా సహకరించాలని శ్రీనుబాబు కోరారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకి దూరంగా ఉండి, చదువులోనే కాకుండా క్రీడల్లోను ఉన్నత శిఖరాలని అధిరోహించి తమ తల్లిదండ్రులు, మన ప్రాంతం గర్వ పడేలా కష్టపడాలని సూచించారు. క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందని కావున అందరూ సాధ్యమైనంత వరకు ఏక్రీడ్లోల ఐన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చీమల సందీప్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, తెప్పెల దేవేందర్ రెడ్డి, అందె సత్యనారాయణ, మాజీ ఎంపిటీసీ, మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చీర్ల తిరుపతి రెడ్డి, గద్దల రమేష్‌తో పాటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పివి గ్రామంలో బతుకమ్మ సంబరాలు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



మాజీ ప్రధాని పివి స్వగ్రామంలో మహిళలు బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. శనివారం రోజున స్వచ్ఛత హీ సేవలో భాగంగా బతుకమ్మ సంబరాలను వంగర గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు ద్వారా మహిళలు యువతులు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు.

## డైనమిక్ స్కూల్ అవార్డుకు ఎంపికైన మేధా కాన్సెప్ట్ స్కూల్

ప్రభాతవార్త-బాలసముద్రం:



2024 సంవత్సరానికి గాను డైనమిక్ స్కూల్ అవార్డుకు హన్మకొండ జిల్లా కాజీపేట్‌లోని మేధా కాన్సెప్ట్ స్కూల్ ఎంపికైంది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డా.వి.మధూకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని స్కూల్స్‌లో ఈ అవార్డు ఎంపిక చేశారన్నారు. ఈ అవార్డును హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈటివ్యస్ నెట్ వర్క్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నామన్నారు. అవార్డు ఎంపికతో విద్యార్థులలో సృజనాత్మ, బోధన మరింత అందించే బాధ్యత పెరిగిందని డైరెక్టర్ మధూకర్‌రెడ్డి తెలిపారు.

## దేశం కోసం భగత్‌సింగ్ ప్రాణత్యాగం

శాయంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త




దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని ప్రాణాలను త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాయోధుడు భగత్‌సింగ్ అని తెలిపారు. మండల అధ్యక్షులు ఇస్మాయిల్, పవన్‌కుమార్, సాయికుమార్, సిద్దార్థ, అనూష, ప్రవళిక, శిరీష, అవినాష్, మానస, ప్రదీప్, కొమ్మాల రాహుల్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబం సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దూదిపాల ఆదిరెడ్డి, సిరిపురం అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి, మండల నాయకులు గొట్టిముక్కుల విష్ణువర్ధన్‌రెడ్డి, పోతు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను వాడొద్దు

**-శాయంపేట తహసీల్దార్ కే.సత్యనారాయణ**

శాయంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను వాడొద్దని స్థానిక తహసీల్దార్ కే.సత్యనారాయణ అనా్ఢ్ర. మండలంలో స్వచ్ఛతహిసేవ కార్యక్రమంలో భాగంగా మైలారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేదం, ముగ్గుల పోటీ, బతుకమ్మ ఆటలు, ప్రత్యేక అధికారిగా స్థానిక తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ నిర్మూలన ఆవశ్యకతను గ్రామ ప్రజలకు వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీ.రాజేందర్ పాల్గొన్నారు.

## వరంగల్ వన్ డిపోలో డయల్ యువర్ డిఎం

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ వన్ డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు, ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవల్సిందిగా డిపో మేనేజర్ కోరారు.

## కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన వర్ధన్నపేట రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి లేదా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో మాదిగ కమ్యూనిటీ వాళ్లు ఓటు వేయలేదని మందకృష్ణ మాదిగను మరియు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కించపరిచేలా మాట్లాడడం సబబు కాదని అన్నారు. మాల కులస్థులే ఓట్లు వేశారని సొంతకులం కొరకు ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మాట్లాడటం రాజ్యాంగ విర్దుమే అని అన్నారు. ఎమ్మెల్యేగా పదవి స్వీకరించే ముందు చేసే ప్రమాణంలో కులమతాలకు అతీతంగా రాగద్వేషాలు లేకుండా విధులు నిర్వహిస్తానని చట్టసభల్లో ప్రమాణాలు చేసి ఇప్పుడు ఇలా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా తమ మాటలను వెనుకకు తీసుకుని మాదిగ కులస్తులకు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పవలసిందిగా డిమాండ్ చేశారు. లేదంటే నియోజకవర్గంలో తిరగనియ్యమని అన్ని గ్రామాల్లో దండోర వేస్తూ మాదిగ డప్పుచప్పులతో చాటింపు చేస్తామని తెలిపారు. రేపు వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్, పర్వతగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జిల్లా ధర్మయ్య, వరంగల్ కార్యదర్శి జంగిలి బాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ బొట్ల మధు, బానోతు వెంకన్న, జిల్లా శ్రీనివాస్, బొట్ల వెంకన్న, దాసరి అశోక్, మాసాని వెంకన్న, బొట్ల భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేయాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

పరకాల,ప్రభాతవార్త:

పరకాల పట్టణ కేంద్రంలోని లలితా కన్వెన్షన్ హాలులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన పరకాల నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా.కడియం కావ్య, టిపిసిసి రాష్ట్ర ఉపాద్యక్షులు దొమ్మటి సాంబయ్య, డిసిసి వరంగల్ జిల్లా అద్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. రాష్ట్ర, జల్లా, బ్లాక్ కాంగ్రేస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అద్యక్షులు పాల్గొని ప్రసంగించారు. గ్రామ స్తాయిలో ఉన్న ప్రతి కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాదించే విదంగా కార్యచరణ ఉండాలని అన్నారు. ఆ దిశగా కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తూ కాంగ్రేస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు. ఎన్నికలకు 20 రోజుల ముందు తనకు పరకాల నియోజక వర్గం నుండి పోటీ చేసే అవకాశం వచ్చిందని కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి సమిష్టిగా పని చేసి తన గెలుపుకు కృషి చేశారన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభత్వంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షలకు పైగా అప్పులు 49 వేల కోట్ల బకాయిలు భారంగా మోపినా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చన హామీలను నెరవేరుస్తామని అన్నారు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెట్టిందని ప్రతీ పాఠశాలలో తలుపులు కిటికీలు బాగు చేయడం రంగులు వేయడం మరుగుదొడ్లు వంటగదుల మరమ్మత్తులు చేపట్టిందని అన్నారు. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసి మా ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన పరకాల నియోజక వర్గం ప్రజల రుణం తీర్చుకోవాలని అన్నారు. పరకాల నియోజక వర్గాన్ని అన్ని రంగల్లో అభివృద్ది చేసి తన మార్క్ చూపించుకోవలనే తపన తప్ప నాకు ఏ స్వార్థము లేదన్నారు. అందుకు తను నిత్యం ప్రజలతో ఉంటూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నియోజక వర్గంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ది చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## టీకా వికటించి శిశువు మృతి

పరకాల,ప్రభాతవార్త:



పరకాల పట్టణంలో విశాదం జరిగింది. ఓ ప్రవేటు ఆస్పత్రిలో టీకా వికటించి రెండు రోజుల పసికందు మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యంలోనే తమ బిడ్డ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. కరీంనగర్ జల్లా హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామానికి చెందిన బొజ్జ శ్రీదర్ శైలజ దంపతులకు రెండు రోజుల క్రితం మగ బిడ్డ జన్మించాడు. సాదారణ పరీక్షల కోసం శుక్రవారం పట్టణంలోని ఓ ప్రవేటు ఆస్పత్రికి తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ పసికందు మృతిచెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని బంధువులు ఆరోపించారు. ఈ మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భగత్‌సింగ్ స్పూర్తితో ఉపాధి కోసం నిరంతర పోరాటం

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



దేశం కోసం పోరాటం చేసి చిన్న వయస్సు లోనే ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ స్పూర్తితో దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేంత వరకు పాలకులపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి అన్నారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజిలో భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశం కోసం యుక్త వయసులోనే ప్రాణత్యాగం చేసి దేశం కోసం ఉరితాడు ముద్దాడిన యోధుడు అని కొనియాడారు. భగత్ సింగ్ పన్నెండేళ్ల వయసులో ఉన్నప్పుడు జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరగగా ఆ సంఘటన ఆయన వ్యక్తిత్వంపై పెను ప్రభావం చూపిందని ఆ యుద్ద భూమిని ముద్దాడి అక్కడ రక్తంతో తడిసిన ఆ మట్టిని తన గదిలో పెట్టుకొని నిత్యం బ్రిటీష్ వారిపై పగ తీర్చుకునేందుకు ప్రణాళికలు సిద్దం చేశాడని అన్నారు. ఆయన పేరు చెబితే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టిందని భగత్‌సింగ్ మాటలు తుపాకీ తూటలు కన్నా విలువైనవని నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, నాయకులు శ్రీకాంత్, రాజు, అనిల్, కుమార్, రవితేజ, రాజేందర్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ప్రారంభం

ప్రభాతవార్త- సుబేదారి:




జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ బివి.నిర్మల గీతాంబ శనివారం ప్రారంభించారు. జీతీయ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వరంగల్, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్ బి.వి.నిర్మలా గీతాంబ, బి.అపర్ణదేవి న్యాయ సేవా సదనము భవనములో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు.

# ఎట్టకేలకు కొట్టకపోయిన రోడ్లకు మోక్షం .....!

**కదిలిన హైవే అధికారులు ....**

**రోడ్లపై నజర్**

**కందకాలు ఏర్పడిన ప్రదేశాలలో**

**మరమ్మతులు**

**ముమ్మరంగా సాగుతున్న**

**కందకాలు పూడ్చే పనులు**

**రోడ్లు పనులతో**

**ప్రయాణికులు,ప్రజలు హర్షం**

**వార్త దినపత్రికలో ప్రచురితమై**

**కథనాలకు స్పందన**

*తాడ్వాయి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*

కొట్టుకుపోయిన రోడ్లకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఇటీవల ఆగస్టు చివరివారం నుండి 15 రోజుల పాటు ఎడతెరపి లేకుండా కుండపోత వర్షాలు కురిసి రోడ్లన్నీ వరదతో నిండిపోయాయి. బస్టాండ్ నుండి ఎడవైపు మసీద్ వరకు రోడ్డంతా కొట్టుకు పోవడంతో 2 మీటర్ల లోతున కందకాలు ఏర్పడ్డాయి. పెద్ద పెద్ద గొయ్యిలు ఏర్పడటంతో ప్రజలు దాటలేక అవస్థలు పడుతున్నారు. ఇటీవల " ఈ రోడ్డుతో అవస్థలు పడుతున్న ప్రజలు" ,"మృత్యుకుహరాలుగా మారిన రోడ్లు" , " హైవే హైవే అధికారుల నిర్లక్ష్యం " అనే వరుస కథనాలతో నాలుగు దఫాలుగా వార్త దినపత్రికలో ప్రచురితమైనాయి. జిల్లా కలెక్టర్ నజర్ వేసి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ క్రమంలో తాడ్వాయిలో



కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మతు పనులకు పూనుకున్నారు. ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డుకు పైప్‌లైన్ కొట్టుకుపోయి కందకం ఏర్పడింది. ఈ కందకంలో మట్టి పోసి చదును చేసి పాత పైపులను వేసి పూడ్చివేశారు. దీంతో ఈ కాలనీ ప్రజలంతో రోడ్డు అవతలకు వెళ్లే వీలుకగింది. అంతే కాకుండా ఈ కల్వర్టు నుండి టెంట్‌హౌస్ సాంబయ్య ఇంటి వరకు అక్కడి నుండి నాలుగు దుకాణాల ఎదురు వరకు మట్టి పోసి చదును చేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ వరకు ఏర్పడిన కందకం చారి మీసేవా కేంద్రం ఎదుట పెద్దగా కందకం ఏర్పడి దాటలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పనులను త్వరిగతిన చేసి ప్రజలకు, ప్రయాణికులకు విముక్తి కలిగించే విధంగా పనులు చేపట్టారు. అధికారుల ఆదేశాల మేరకు ఓ పెద్ద మనిషి పనులను చక చక చేస్తున్నారు. పనులు చేపట్టడంతో ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుపై తిష్టవేసిన పశువులు

**స్పీడు బ్రేకర్లుగా మారి**

**ప్రయాణికులకు**

**ఇబ్బందిగా మారాయి**

**ప్రజలకు వాహన**

**చోదకులకు ఇబ్బందులు**

**కట్టడి చేయాలని కోరుతున్న చిరు**

**వ్యాపారులు, వాహన చోదకులు**

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*

వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలోని పశువులు ప్రధాన రహదారిపైన తిష్టవేసి వచ్చిపోయే వాహానాలకు స్పీడు బ్రేకర్లుగా తయారువుతున్నాయి. ప్రయాణీకులను భయభ్రాంతులకు లోనవుతున్నారు. మరోవైపు చిరు వ్యాపారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రోడ్డు మధ్యలో అడ్డంగా నిలబడంతో వీటిని తప్పించుకు పోవాలంటే ప్రజలకు పెద్ద సమస్యే అవుతుంది. వెంకటాపురం శివారులోనే లేక ఏదయినా



వీధిలో అయితే పర్వాలేదు. ఏకంగా ప్రధాన కూడలైన ఆర్టీసీ బస్సుస్టాండ్, అంబేద్కర్ సెంటర్, జగదాంబ సెంటర్, వేపచెట్టు సెంటర్లో గంటల తరగబడి ఇవి నిలవడడం, పడుకోవడం చేస్తూ ఉండడంతో వాహానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందది. దీని కారణంగా చిరు వ్యాపారులు, వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. వాహానాలు రాత్రి పూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో పశువులు గుంపులు, గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వాహానాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని వాహన దారులు భయాందోళన చెందుతున్నారు. పశువులు రోడ్ల పైకి వచ్చి తిరుగుతూ వాహన చోదకులతో పాటు చిరు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గ్రామ పంచాయితీ వారి హెచ్చరికలను యజమానులు పెడచెవిన పెడుతున్నట్లు చెప్తున్నారు. పశువులను రోడ్లపైన నుండి తొలగించకపోతే వాహన దారులకు, ప్రజలకు చిరు వ్యాపారులకు సమస్యలు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వారు వీటిని కట్టడి చేయడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి అని కోరుతున్నారు.

**పశువుల యజమానులు బాధ్యత తీసుకోవాలి.. పంచాయతీ కార్యదర్శి జి. ప్రవీణ్ కుమార్**



పశువులు రోడ్లపైకి వచ్చి చిరు వ్యాపారులను వాహన చోదకులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కొన్ని పశువులను బందెల దొడ్డిలో బందించడం జరిగింది. పశువుల యజమానులు రుసుము చెల్లించి తీసుకుపోవాలి. లేకుంటే వేలం పాట వేయబడుతుందది. పశువుల సంరక్షణ పశువుల యజమానులకు ఉంటుంది. ప్రజల నిర్ణయం మేరకు పంచాయితీ కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాషువా 129వ జయంతి

*ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కెవిపిఎస్ ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో కవి గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం తప్పట్ల రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గుర్రం జాషువా 1895, సెప్టెంబర్ 28న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డ పాడులో జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారని, తండ్రి యాదవులు, తల్లి మాదిగ, తండ్రి పాస్టర్‌గా పనిచేసేవాడని, ఈ ఒక్క విషయం చాలు, మూడా చారాలతో నిండిన సమాజంలో అవమానాలు, చీత్కారాలు ఎదుర్కొనడానికి, బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగిందని అన్నారు. చదువుకోవడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయని ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదర్కొన్నాడని అన్నారు. అంటరాని తనం పై అలుపెరుగని పోరాటం చేసిన గుర్రం జాషువా ను ఆదర్శంగా తీసుకోవాలని దేవేందర్ పిలుపునిచ్చారు. నేటి సమాజంలో జరుగుతున్నటువంటి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ములుగు మండల నాయకులు తప్పెట్ల రాజేందర్, జన్ను దేవేందర్, బానోత్ నిరంజన్ కుమార్, తప్పట్ల వసంత్, నూనెగంటి బిక్షపతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

# ములుగు వార్త

## క్వాలిటీ కంట్రోల్ ఐబీ డీఈఈ కార్యాలయం అడ్రస్ ఎక్కడ ?

**ములుగులో ఉండాల్సిన కార్యాలయం**

**హన్మకొండలో పెట్టుకొని ములుగు లో**

**కార్యాలయం ఉన్నట్లు చూపిస్తున్న అధికారులు**

**ప్రభుత్వ ఉత్వర్వులను పట్టించుకోని**

**క్యూసీ అధికారులు**

*ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో ఉండాల్సిన నీటి పారుదల శాఖ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ కార్యాలయం హన్మకొండలోని చింతగట్టు క్యాంపులో ఏర్పాటు చేసుకొని ములుగులో ఉన్నట్లు చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక క్యూసీ కార్యాలయం ములుగులో ఉండాలని 2014 లో ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు జిల్లా కేంద్రంలో ఉంటూ అప్ అండ్ డౌన్‌లు చేస్తూ ములుగు జిల్లాలో జరుగుతున్న ఇరిగేషన్ పనులకు సంబంధించిన ఎలాంటి క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణ జరుగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉండాల్సిన అధికారులు ఏకంగా కార్యాలయాన్ని హన్మకొండలో పెట్టి పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ములుగు జిల్లా లో ప్రధాన నీటి వనరులు అధికంగా ఉన్నాయి. జిల్లాలో నీటి పారుదల శాఖకు సంబంధించిన పనులు ఎక్కువ మొత్తంలో జరుగతుంటాయి. ఇలాంటి సమయంలో జిల్లా కేంద్రంలో ఉండి పనుల క్వాలిటీని పక్కాగా పర్యవేక్షించాల్సిన క్యూసీ అధికారులు హన్మకొండలో ఆఫీసు ఏర్పాటు చేసుకొని నామ మాత్రంగా పనుల నాణ్యతను పరిశీలిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నీటి పారుదల ఉన్నతాధికారులు స్పందించి ములుగులో కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అయితే ఈ విషయం నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ చొరవ చూపి హన్మకొండలో ఉన్న చింతగట్టులో ఉన్న క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాన్ని ములుగు జిల్లా కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**-న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

రాజీ మార్గమే రాజమార్గమని భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు. శనివారం కోర్టు ఆవరణలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీ.చైతన్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ .. రాజీ పడినటువంటి ఇరు వర్గాలు గెలిచినట్టేనని, సమయం ఆదా చేసుకున్నట్లేనని వివరించారు. 900ల కేసులు పరిష్కారం అయ్యాయని, బ్యాంకు కేసుల్లో రూ.8153వేలు, సుమారుగా రూ.3లక్షల వరకు ప్రభుత్వంకు రుసుము వసూలు అయ్యిందని వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, పట్టణ సీఐ సంజీవరావు, లోక్ అధాలత్ మెంబర్ మల్లేష్, ఎస్‌బీఐ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# 10రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు బంద్

**త్రాగు నీళ్ళు కోసం అల్లాడుతున్న ప్రజలు**

**జీతాలు ఇవ్వడం లేదని సమాచారం**

**గోదావరి ఇసుక మేటలో మోటర్లు**

*మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో మిషన్ భగీరథ నీళ్ళు గత 10రోజులుగా బంద్ కావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని అధికారులు కానీ సిబ్బంది కానీ మండల ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వక పోవడంతో నిత్యం నీళ్ళు వస్తాయని ఎదురు చూస్తున్నారు. అసలు నీళ్ళు ఎందుకు రావడం లేదని తెలియని పరిస్థితి. మిషన్ భగీరథలో పని చేస్తున్న సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అదే విధంగా గోదావరిలో ఇంటెక్వెల్ వద్ద వరదలు రావడంతో బారీ మోటర్‌లపై ఇసుక మేటలు వేయడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అందుకే మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం లేదు అని తెలుస్తుంది. మంగపేట మండలంలోని గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిర్మించి వాటి ద్వారా గ్రామాల్లో నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గత 10రోజులుగా మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని తెలియక నిత్యం నీళ్ళ కోసం ఎదురు చూస్తున్నారు. దీనిపైన అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదు. గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథలో పని చేస్తున్న సిబ్బందికి సంబందిత కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదని అందుకే వారు విధులకు రావడం లేదని తెలుస్తుంది. అదే విధంగా గత 2నెలలుగా బారీగా వర్షాలు కురువడంతో గోదావరికి నిత్యం ఎగువ నుండి పెద్ద ఎత్తున వరదలు రావడంతో ఇంటెక్వెల్ వద్ద ఉన్న బారీ మోటర్‌లు ఒడ్డుకు చేర్చక పోవడంతో మోటర్‌లపై ఇసుక మేటలు వేశాయని తెలుస్తుంది. వరదలు వస్తున్నాయని మోటర్‌లు గోదావరిలో నుండి బయటకు తీయాలని సిబ్బంది చెప్పినా సంబందిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలుస్తుంది. దీనితో ఇసుక మేటలు వేయడంతో అసలు మోటర్‌లు పని చేస్తాయా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా అయ్యో విధంగా చూడాలని ప్రజలకు త్రాగునీటి సమస్యలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఏటూరునాగారం వార్త

## విద్యార్థినికి సైకిల్ అందజేత

*ఏటూరునాగారం,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*



ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి శనివారం సైకిల్ వితరణ చేశారు. ఏటూర్నాగారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థిని పూస పల్లవికి ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ గౌవర సభ్యులు బెల్లం శ్రీనివాస్ సహకారంతో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సాయిబాబా దేవాలయ చైర్మన్ ప్రభాకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్, ఎండి మున్నా, మల్యాల పవణ్, చామర్తి కిషోర్, రాజేందర్, లోకేష్, రెడ్డిరామ్, ప్రశాంత్, కేజిబివి ప్రత్యేక అధికారిణి మడే అరుణ , ఉపాధ్యాయులు శ్రీదేవి, రమాదేవి, స్వరూప, విజయ వరలక్ష్మీ, కౌసల్య, రమ్యకృష్ణ, రేఖారాణి, నాగలక్ష్మీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తధాన శిభిరం

**రక్తధాన శిభిరానికి దాతలు స్పంధన**

*మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త*



జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ జన విజ్ఞాన వేధిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా రక్తధాన శిభిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మంగపేట మండల డిప్యూటీ తహశీల్ధార్ మల్లేశ్వర్‌రావు ముఖ్య అతిధిగా హాజరై రక్తధానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ జన విజ్ఞాన వేధిన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరంలో చాలా మంది రక్త ధానం చేయడానికి ముందుకు రావడానికి ఆయన అభినందించారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. అదే విధంగా ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్ మాట్లాడుతూ రక్తధాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఒక్క సమాచారం ఇవ్వగానే సుమారు 50మంది ముందుకు వచ్చి వారి విలువైన సమయాన్ని కెటాయించి రక్తధానం చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. రక్త ధాతలకు ఎప్పటికీ ఋణపడి ఉంటామని, సహకరించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక ధన్య వాదాలు తెలపారు. జన విజ్ఞాన వేధిక ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంత మంది రక్తధానం చేయడం అభినందనీయమన్నారు. రక్తధాతలే ప్రాణదాతలు అన్నారు. ఈకార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జెవీవీ హెల్త్ కమిటీ కన్వీనర్ మునిగాల రాకేష్, జెవీవీ చేకుముఖి కన్వీనర్ నాగేందర్, టీఎస్ యుటీఎఫ్ జిల్లా బాధ్యులు వెంకటస్వామి, గడ్డం శ్రీనివాస్, ఇంతియాజ్, రోహిత్ మండల ప్రజలు, వైధ్య సిబ్బంది, కార్ యూనియన్, అన్ని శాఖల వారు తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి..

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*

పచ్చదనం పరిశుభ్రతను విద్యార్థులు విధిగా పాటించాలని మాజీ సర్పంచి కొర్స నర్సింహ మూర్తి, కార్యదర్శి, తాటి మౌనిక పిలుపునిచ్చారు. స్వచ్ఛతహీ సేవలో భాగంగా పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం సంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో వంటి క్రీడలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి ప్రధాన ఉపాధ్యాయులు సపక నాగరాజు, మాజీ సర్పంచి కొర్స నర్సింహమూర్తి, తాటి మౌనిక బహుమతులు ప్రధానం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా తగ్గించాలని అన్నారు. ప్లాస్టిక్ కారణంగా భూతాపం పెరుగుతోంది అన్నారు. ప్రకృతి విపత్తులు ఏర్పడి మానవాళికి ముప్పు సంభవించే ప్రమాదం ఉందని విద్యార్థులకు తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించినందుకు పంచాయతీ కార్యదర్శి మౌనికను ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు, ప్రజలు ప్రశంచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*



భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు పిలుపునిచ్చారు. శనివారం భగత్‌సింగ్ జయంతి పురస్కరించుకొని పసర సిపిఎం కార్యాలయం ఆవరణలో భగత్‌సింగ్ 107 వ జయంతిని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పిట్టల అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొదిళ్ల చిట్టిబాబు హాజరై మాట్లాడుతూ, భగత్ సింగ్ అతిపిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. భగత్‌సింగ్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పార్లమెంట్‌లో బాంబు వేసారని అన్నారు. బ్రిటిష్ వారు దేశం నుండి పారద్రోలడానికి అనేక పోరాటాలు నిర్వహించి 23 సంవత్సరాల వయసులోనే ఉరి కంభం ఎక్కారని తెలిపారు. అసువులు బాసిన భగత్ సింగ్‌కు ప్రతి సంవత్సరంసెప్టెంబర్ 28న జయంతి జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా భగత్ సింగ్ జయంతి వర్ధంతి సభలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రావణ్, జీవన్ రాజు, మమేష్ సిపిఎం మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు శాఖా కార్యదర్శులు మన్సోజు బ్రహ్మాచారి, పల్లపు రాజు, గొర్ల శ్రీను, సువర్ణ, సహకార సంఘం డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, అంజద్, కొమ్ము రాజు, మహిళా మండల నాయకురాలు మంచాల కవిత తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్టోబర్‌లో ములుగులో 50 వంసతాల పీడీఎస్‌యు సభ

**పూర్వ పీడీఎస్‌యు నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్**

*ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :*



అక్టోబర్ మాసంలో పీడీఎస్‌యు 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పీడీఎస్‌యు ఆవిర్భావం నుండి ములుగు ప్రాంతంలో ఎంతో మంది విద్యార్థులు అమరవీరులైనారని అందుకే పూర్వ పీడీఎస్‌యు ఆధ్వర్యంలో అమరుల విద్యార్థుల యాది సభను నిర్వహించతలపెట్టినట్లు పీడీఎస్‌యు సంఘం పూర్వ విద్యార్థి నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వెనుక గల గ్రామపంచాయతీ గెస్ట్ హౌస్ లో ఆదివారం ఉదయం 11 గంటలకు ముఖ్యుల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందువలన పూర్వ విద్యార్థుల పీడీఎస్‌యు నాయకులు సభకు హాజరు కావాలని పూర్వ పీడీఎస్‌యు విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఉమ్మడి జిల్లా నాయకులు గూడూరు మహిపాల్, పెండెం రాజేందర్, ప్రతి ఒక్కరు ముఖ్య జిల్లా కోరారు. సమావేశానికి రావాలని వారు పిలుపునిచ్చారు.

## చింతా పరమాత్మ కుటుంబాన్ని పరామర్శించి సూర్య

**బాదిత కుటుంబాలకు పరామర్శి, ధైర్యాన్ని చెప్పి**

*మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతా పరమాత్మ తల్లి వెంకాయమ్మ గారు మృతి చెందారు శనివార ం సంవత్సరికం కావడంతో మంత్రి సీతక్క కుమారుడు, రాష్ట్ర కాంగ్రేస్ యువజన నాయకుడు ధనసరి సూర్య హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చింతా పున్నారావు బ్రదర్స్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. అదే విధంగా మంగపేట మండలంలోని పలువురిని సూర్య పరామర్శించారు. మంగపేట మండలంలోని రమణక్కపేటకు చెందిన యువజన నాయకుడు పుప్పాళ నర్సింహారావు తండ్రి పెరటయ్యమృతి చెందారు. ఈవిషయం తెలుసుకుని మృత దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సూర్య శనివారం ధైర్యాన్ని చెప్పారు. అదే విధంగా రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కారం పాపారావు ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందారు. వారి ఇంటికి వెళ్ళి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు, అదే విధంగా నర్సింహసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఉప్పలపాటి ప్రభాకర్ త ండ్రి ఇటీవలె మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజక వర్గ నాయకులు బ్లాక్ కాంగ్రేస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఆల్‌పెన్షనర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీన వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగావయో వృద్ధులను గౌరవిస్తూ శాలువాలతో, పూలదండలతో, బొకేలతో సన్మానించనున్నట్లు తెలియజేశారు. కావున పెన్షనర్‌లు, వయోవృద్ధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఎంవీఎస్ నారాయణ, డివిజన్ గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, నాయకులు సుబ్బయ్యచౌదరి, రాజబాబు, శివప్రసాద్, నాళం సత్యనారాయణ, బీ.రాజు, సుధాకర్‌రెడ్డి, అక్కయ్య, పంపన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం గొడవలకు పరిష్కారం చూపాలి

### ఉన్నవాటిని కాపాడండి.. కొత్తవి తీసుకరండి.. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ డబుల్ బెడ్‌రూమ్స్ కట్టించింది నేనే.. పేదవారు ఉంటున్న ఇండ్లను ఫోర్స్‌తో ఖాళీ చేయించడం సరైంది కాదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో డబుల్ బెడ్‌రూంల గురించి జరుగుతున్న గొడవలకు పరిష్కారం చూపాలని కోరుతూ జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలిసారు. ఈసందర్భంగా నలభైమందితోకలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం మాజీ మంత్రి దయాకర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ డబుల్‌బెడ్‌రూం లు కట్టించింది నేనే నని, నియోజకవర్గంలో ఇంకా వేయి ఇండ్లు కట్టేఉండేనని, కానీ మంజూరై బేస్‌మెంట్ వరకు కట్టి ఉన్నాయని తెలిపారు. వీటిపై అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ శ్రద్ద చూపడంలేదన్నారు. ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన చోట 25ఇండ్లు కట్టించానని తెలిపారు. పేదవారు ఉన్న ఇండ్లను ఫోర్స్‌తో ఖాళీ చేయించడం సరైంది కాదన్నారు. సగం కట్టిన ఇండ్లనుకూడా కాంట్రాక్టర్లు మధ్యలో వదిలిపెట్టిన ఇండ్లను లబ్ధిదారులైన పేదలకు అందించామన్నారు. ముఖ్యమంత్రి, హౌసింగ్ మంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వారి జోలికి వెళ్లవద్దని రెక్వెస్ట్‌చేస్తున్నట్లు తెలిపారు. ఏపార్టీ అనికూడా చూడకుండా పేదవారికి డబుల్ బెడ్‌రూంలు కేటాయించామన్నారు. రేపు హైదరబాద్‌లోని హౌసింగ్‌బోర్డు మినిస్టర్‌ను కలుస్తానని తెలిపారు. ఉన్నవాటిని కాపాడి లేనివి కొత్తవాటిని నియోజకవర్గంలోకి తీసుకవచ్చి అభివృద్ధికోసం కృషిచేయాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గ అబివృద్ధికోసం 50పడకల ఆస్పత్రి మంజూరై ఉన్నదని, అలాగే టూరిస్ట్ హోటల్ రూ.25కోట్లతో ఉన్నదని, రోడ్ల అభివృద్ధికోసం, రిజర్వాయర్,చెక్‌డ్యాంలు, బొమ్మెర, పోతన, వల్మిడి ఆలయం ఇలా అన్ని అభివృద్ధి పనులు ఆగిపోయాయని, ఇవి పూర్తి చేసే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉన్నవాటిని ధ్వంసం చేయద్దని ఈసందర్భంగా దయాకర్‌రావు కోరారు. పాలకుర్తిలో రవీంద్రభారతిలో ఉన్నట్లుగా ఒక పెద్దహాల్ కట్టించానని, ఇది కళ్యాణమండపం ఏసీ హాల్ కట్టించినట్లు తెలిపారు. దానిని ప్రారంభించామని కానీ దాని అద్దాలను ధ్వంసం చేశారని తెలిపారు. ఇప్పటికైనా పాలకుర్తిని అభివృద్ధిచేసేందుకు కృషిచేశానని ఉన్నవాటిని కాపాడాలని దయాకర్‌రావు కోరారు.

## 10రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు బంద్

### త్రాగు నీళ్ళ కోసం అల్లాడుతున్న ప్రజలు

### జీతాలు ఇవ్వడం లేదని సమాచారం

### గోదావరి ఇసుక మేటలో మోటర్లు

**మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో మిషన్ భగీరథ నీళ్ళు గత 10రోజులుగా బంద్ కావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని అధికారులు కానీ సిబ్బంది కానీ మండల ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వక పోవడంతో నిత్యం నీళ్ళు వస్తాయని ఎదురు చూస్తున్నారు. అసలు నీళ్ళు ఎందుకు రావడం లేదని తెలియని పరిస్థితి. మిషన్ భగీరథలో పని చేస్తున్న సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అదే విధంగా గోదావరిలో ఇంటెక్వెల్ వద్ద వరదలు రావడంతో బారీ మోటర్‌లపై ఇసుక మేటలు వేయడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అందుకే మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం లేదు అని తెలుస్తుంది. మంగపేట మండలంలోని గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిర్మించి వాటి ద్వారా గ్రామాల్లో నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గత 10రోజులుగా మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని తెలియక నిత్యం నీళ్ళ కోసం ఎదురు చూస్తున్నారు.

దీనిపైన అధికారులు ఎవరూ నోరు మెదపడం లేదు. గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథలో పని చేస్తున్న సిబ్బందికి సంబందిత కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదని అందుకే వారు విధులకు రావడం లేదని తెలుస్తుంది. అదే విధంగా గత 2నెలలుగా బారీగా వర్షాలు కురువడంతో గోదావరికి నిత్యం ఎగువ నుండి పెద్ద ఎత్తున వరదలు రావడంతో ఇంటెక్వెల్ వద్ద ఉన్న బారీ మోటర్‌లు ఒడ్డుకు చేర్చక పోవడంతో మోటర్‌లపై ఇసుక మేటలు వేశాయని తెలుస్తుంది. వరదలు వస్తున్నాయని మోటర్‌లు గోదావరిలో నుండి బయటకు తీయాలని సిబ్బంది చెప్పినా సంబందిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలుస్తుంది. దీనితో ఇసుక మేటలు వేయడంతో అసలు మోటర్‌లు పని చేస్తాయా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా అయ్యే విధంగా చూడాలని ప్రజలకు త్రాగునీటి సమస్యలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నక్సల్స్ అంటూ బెదిరించి డబ్బులు వసూలు



### లోపించిన నిఘా వ్యవస్థ

**చిన్నగూడూరు,సెప్టెంబర్28,ప్రభాతవార్త**

మండలకేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామానికి చెందిన సుధగాని వెంకటయ్య పడుకున్న సమయంలో అర్ధరాత్రి తలుపులు కొట్టి ఇంటి లోపలికి వచ్చి తమ దగ్గర ఉన్న తుపాకితో బెదిరించి ఇంట్లో ఉన్న రూ.35వేలు తీసుకెళ్లినట్లు బాదితులు తెలిపారు.

**-లోపించిన నిఘా వ్యవస్థ:**

మండలకేంద్రంతో పాటు మండలంలో దోపిడి, దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఉగ్గంపల్లి-చిన్నగూడూరుల మద్య విద్యుత్ మోటార్లు దోపిడికి గురయ్యాయి. మండలకేంద్రంలోని స్థానిక దేవాలయంలో మోటారు దొంగతనం జరిగింది. రెండురోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దోపిడి యత్నం జరిగింది. ఇలా ఒకదాని తర్వాత ఒకటి దోపిడిలకు గురవుతున్నాయని నిఘా వ్యవస్థ లోపించడం వల్లనే జరుగుతుందని రాత్రి సమయంలో ఎలాంటి పెట్రోలింగ్ చేయడం లేదని లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**పనిచేయని నిఘా నేత్రాలు:**

మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నిఘానేత్రాలు పనిచేయడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఒక నిఘా నేత్రం వందమంది పోలీసులకు సమానమని బావిస్తారు. అలాంటి నిఘా నేత్రాలను పట్టించుకునే వారే లేకుండా పోయారని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. చూడడానికి నిఘా నేత్రాలు ఉన్నాయని కాని వాటికి చూపులేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**బాధితుని వివరణ :**

నా పేరు సుదగాని వెంకటయ్య అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తలుపులు కొట్టడంతో తలుపులు తీయగా వెంటనే ఒక పురుషుడు, ఒక స్త్రీ ఇంట్లోకి వచ్చి మేము అన్నలం నీ దగ్గర డబ్బు బాగా ఉందని బెదిరించగా నా దగ్గర ఏమి లేవు సార్ అని చెప్పినా వినకుండా బీరువా దగ్గరకు వెళ్లి చేతిలో ఉన్న తుపాకితో చంపుతామని బేదిరించి నా వద్ద ఉన్న 35వేలను వారితో పాటు మరో ఇద్దరు వచ్చి తీసుకెళ్లారని తెలిపారు. ఎవరికైనా చెపితే చంపుతామని బెదిరించారు. వారు వెళ్లిన తర్వాత నా కుమరుని వద్దకు వెళ్లి చెప్పి ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్లాస్లిక్ కవర్లను ఉపయోగించవద్దని అవగాహన ర్యాలీ

**పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ శంకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంఓ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించిన పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కరోబార్ కర్ణాకర్, ఏఎన్‌ఎం హేమలత, ఆశావర్కర్లు స్వప్న, మమత, శోభ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు





**గార్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

గార్లమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఎస్సి బాలుర వసతి గృహం, ఎంపిపిఎస్ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రం, పల్లెదవాఖాన, ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ శనివారం సందర్శించి ముమ్మరంగా తనిఖీలు చేశారు. వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్యక్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పౌష్కి ఆహారం లోపం ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేసి ఆదేశించారు. వసతి గృహంను తనిఖీ చేసి మెను ప్రకారం విద్యార్థులకు భోజనం, బ్రేక్‌ఫాస్ట్‌ను అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో వైద్యపరీక్షలు చేయించి సరియైన వైద్యం అందించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తరగతి గదులు, వంటగదులు, డైనింగ్‌హాల్,లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పరిశుభ్రమైన తాగునీరును, రుచికరమైన మద్యాహ్న భోజనం అందించాలని, తరగతి గదులలో విద్యాబోధన సక్రమంగా ఉండాలని, వెనుకబడిన విద్యార్థులను గమనించి మెరుగు పడెందుకు ప్రత్యేక శ్రద్ధచూపాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో విద్య, వైద్యఆరోగ్యం, శానిటేషన్,లై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికలతో చర్యలు చేపడుతు కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్త్రీ సంక్షేమశాఖ, వైద్యసిబ్బంది, పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, అధికారులు, తదితరులున్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

**పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**





పర్వతగిరి జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో శనివారం డెమోక్రసీ టీచర్స్ ఫెడరేషన్ ఎన్నికలు జరిగినవి. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల ఆఫీసర్గా జిల్లా అధ్యక్షులు గోవిందరావు హాజరైనారు. ఈ ఎన్నికలో మండల అధ్యక్షులుగా మహంకాళి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా బోలుగొడ్డు శ్రీధర్, ఉపాధ్యక్షులు పోశాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలుగా టి.శాంతి కిరణ్, జిల్లా కౌన్సిలర్‌లు గాదే ఎల్లరాజు, కల్లూరి సుభాషిని, కార్యదర్శులుగా జీ.స్వామి, గుగులోతు కిషన్, శ్రీరాముల విజయ్‌కుమార్, ఆడిట్ కన్వీనర్‌గా సలుగు రవీందర్, ఆడిట్ సభ్యులుగా టి.రఘు, సాయిరామ్ కుమార్, మొదలగు వారు ఎన్నికైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోవిందారావు మాట్లాడుతూ ఇతర ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర బాధ్యులు కొంతమంది మాట్లాడుతూ త్వరలోనే ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరిస్తామని చెబుతున్నారు. కానీ 20 సంవత్సరాల నుండి కానీ ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్య అతి త్వరలో అనడం ఉపాధ్యాయులను మోసం చేయడమే అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ఎల్లరాజు, సుభాషిని, కిషన్, చంద్రశేఖర్, శాంతి కిరణ్, స్వామి, రఘు, సాయికిరణ, రవీందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల తుది దశ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరగా వాటిని త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వం పాఠశాలలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించి డీఈవో వాసంతి, జడ్పి సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, ఎంపిడివోలు, ఎంపివో, ఎంఈవో, పంచాయతీ రాజ్ ఆర్అండ్‌బి తదితర శాఖల ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు నిర్మాణ దశలో ఉన్న వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సిపివో సత్యనారాయణరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకం ద్వారానే ఉపాధి అవకాశాలు

హన్మకొండజిల్లాబ్యూరో-ప్రభాతవార్త: పర్యాటకం ద్వారానే అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా డీపీఆర్వో భానుప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 పురస్కరించుకొని శుక్రవారం హరిత హోటల్‌లో పర్యటక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యటక శాఖ అధికారి యం.శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భానుప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో అనేక పర్యటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. వాటి అభివృద్ధికి కృషి చేస్తూ పర్యటకులను ఆకర్షించే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. జిల్లా పర్యటక శాఖ అధికారి శివాజీ మాట్లాడుతూ పర్యటక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వరంగల్ యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్‌లో రెండవ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని అన్నారు.




# నూతన రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులుగా రవీందర్, అనిత శ్రీనివాస్





ప్రభాతవార్త- సుబేదారి: ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ రాష్ట్ర అసోసియేషన్ ఎలక్షన్స్‌లో నూతన కార్యవర్గం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రెసిడెంట్ రవీందర్ జాయింట్ సెక్రటరీగా సీనియర్ జాతీయ క్రీడాకారిణి రడం అనిత శ్రీనివాస్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారని ఒ ప్రకటనలో ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ బి.వీరన్న తెలిపారు. వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలోకి ఎన్నికైనందున ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులు క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాటల ప్రభుత్వం కాదు- చేతల ప్రభుత్వం ఇది

## అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి: కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హన్మకొండ 10వ డివిజన్ జయా నర్సింగ్ కాలేజీ, వడ్డెర కాలనీలో రూ.15లక్షలతో అంతర్గ రోడ్లు, బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ డివిజన్‌లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైన్ల నిర్మాణం పనులు చేపడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణిత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలు చేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడెడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. 15 తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించమని మళ్లీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి ప్రభుత్వంసం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఒక పట్టణం ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, నాయకులు, మంద రాకేష్, రామకృష్ణ, కొటిల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి

## పింగిలి కాలేజి ప్రెషర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి: విద్యార్థులు కొత్తదనంతో ఆలోచించి నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని హన్మకొండ వడ్డేపల్లిలోని పింగిలి జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రెషర్స్ డే కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఈ పార్టీ ప్రధాన లక్ష్యం. ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. మానవత్వంతో కూడిన ప్రవర్తనతో పాటు వినయ విధేయతలు, విశ్వాస పూర్ణమైన నడవడికను అలవరుచుకోవాలని, ఉన్నత స్థాయిలో ఆలోచనలు ఉండాలని, ఎక్కడ ఉన్న తల్లిదండ్రులను గురువులను మరవరాదన్నారు. ప్రెషర్స్ డే అనేది జూనియర్లు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక. ఈ ప్రెషర్ పార్టీ ద్వారా ప్రారంభం, ఇప్పటికే ఉన్న విద్యార్థుల ప్రతిభను అన్వేషిస్తాయి. సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం. మన కళాశాల నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో, ఉన్నతమైన విద్యాబుద్ధులు నేర్చుకొని మనమందరం జీవితంలో ఉన్న శిఖరాలాధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, ఏ.పున్నంచందర్, తాళ్లపల్లి మేరీ, మండల సమ్మయ్య, మహమ్మద్, ముస్తాకెనేహాల్, పింగిలి, ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# గుండెపోటుతో డిఆర్ఎఫ్ ఉద్యోగి మృతి

## ఆర్థిక సాయం అందజేసిన మేయర్, కమిషనర్



పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: బల్దియా డిఆర్ఎఫ్ విభాగం (ఔట్‌సోర్సింగ్)లో విధులు నిర్వహిస్తున్న నాగపూరి కుమారస్వామి (55) గుండెపోటుతో బట్టుపల్లిలోని ఆయన నివాసంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న నగర మేయర్ గుండు సుధారాణి అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారని అంత్యక్రియల నిర్వహణకుగాను బల్దియా నుంచి రూ.10వేలు కమిషనర్ అందజేస్తున్నట్టు డిఎఫ్ఓ శంకర్ లింగం తెలిపారు. అంత్యక్రియల్లో డిఎఫ్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ భరత్ కుమార్, డిఆర్ఎఫ్ సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# రేబీస్ వ్యాధి నివారణకు టీకాలను వేయించండి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త: పెంపుడు కుక్కలను పెంచుకున్న యజమానులు వాటికి ప్రతి సంవత్సరం రేబీస్ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలను వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ప్రపంచ రేబీస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పశు వైద్య ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రేబీస్ వ్యాధి అనేది ప్రాణాంతకమైనదని పేర్కొన్నారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే ఈ వ్యాధి నివారణకు పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు.



# కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ప్రమాణం చేయడానికి కొమ్మూరి సిద్ధమేనా..!

**- కొమ్మూరి వచ్చినప్పటి నుంచే గ్రూపురాజకీయాలు**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తాము స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దగ్గర రూ.3కోట్లు తీసుకున్నామని చేస్తున్న ఆరోపణలపై కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సిద్ధమేనా అని మున్సిపల్ మాజీ చైర్మన్ యర్రమల్లసుధాకర్ సవాల్ విసిరారు. జనగామ జిల్లాకేంద్రంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి నివాసంలోమాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఎర్రమల్ల సుధాకర్, మాజీ వైస్‌చైర్మన్ కంచరాములు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీలో ఉన్న సీనియర్ నేతలను గౌరవించి సీనియర్లకు పదవులను ఇచ్చి కలుపుకునే విధంగా రాజకీయాలు చేయాలని ఇలాంటి రాజకీయాలు కాదన్నారు. పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా చేయవద్దని హితవుపలికారు. అనంతరం కంచెరాములు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీలోకి వచ్చినప్పటి నుంచే సీనియర్ నాయకులకు విలువ లేకుండా పోయిందన్నారు. గ్రూపురాజకీయాలు మొదలయ్యాయని ఆయన ఆరోపించారు. కొమ్మూరికి డబ్బు అహంకారం తప్ప రాజకీయంగా ఎదిగే లక్షణాలు లేవని విమర్శించారు. బీసీలు భయపడే వారు కాదన్నారు. కొమ్మూరి ఫ్యాక్షన్ రాజకీయాలు కోరుకుంటున్నావని, రాజకీయాలు వదిలి బయటకు రావాలన్నారు. బీసీలు తలుచుకుంటే రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పల్లారాజేశ్వర్‌రెడ్డి వద్ద మూడుకోట్లు తీసుకొని మోసం చేశారని ఆరోపించడం సరైంది కాదన్నారు. దమ్ముంటే కొమురవెల్లి మల్లికార్జునస్వామి సాక్షిగా ప్రమాణానికి సిద్ధమని వారు సవాల్ విసిరారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డితోపాటు అసమ్మతి వర్గం నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలలో ఒకే పాఠశాలకు చెందిన 39మంది విద్యార్థులు ఎంపిక

*దేవరుప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



68వ మండల ఎస్ఈఎఫ్ఐ క్రీడలు అండర్ 14 నుంచి 17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతితిగా డీఈఓ కె.రాము, ఎంఈవో కళావతి హాజరై క్రీడలను శనివారం ప్రారంబించారు. ఈ క్రీడలలో జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగాల్లో దేవరుప్పుల మండలకేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 39మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ తోటకూర పాండుకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూర స్వప్న, పీఈటీలు రవికుమార్, ఖలీల్‌ఆషా, మహేష్; ఉపాధ్యాయులు బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ముగిసిన మండలస్థాయి క్రీడలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి క్రీడోత్సవాల ముగింపు సమావేశం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి డీఈవో కె.రాము ముఖ్య అతిథిగా హాజరై క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈసమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పాఠశాల పూర్వ విద్యార్థి కొండి వెంకట్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. కొండి వెంకట్‌రెడ్డి క్రీడలలోగెలుపొందిన విద్యార్థులకు కావాల్సిన జ్ఞాపికలు డొనేట్ చేశారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని, విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నప్పుడే వారిలో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. తద్వారా విద్యలో కూడా రాణిస్తారని తెలియచేశారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివిని చాలామంది విద్యార్థులు ఇప్పుడు ఉన్నతస్థానంలో ఉన్నారని, వారి సహకారంతో పాఠశాల అభివృద్ధికోసం ఒక కమిటీ వేయాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడలలో మండలంలోని పది పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ ఆటలపోటీలకు జెర్సీల అందజేత

*పాలకుర్తి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో 68వ మండలస్థాయి క్రీడా పోటీలలో భాగంగా కబడ్డీ, ఖోఖో వాలీబాల్ పోటీలు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయులకు సుధా టెక్నో స్కూల్‌సౌజన్యంతో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవో పి.నర్సయ్య, సుధా టెక్నోస్కూల్ కరస్పాండెంట్ ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక విజయ్ చేతుల మీదుగా జర్సీలు అందించారు. ఆటల పోటీలతో విద్యార్థులలో స్నేహాభావం పెంపొంది క్రీడా రంగంలో వివిధ స్థాయిలోరాణించడం జరుగుతుందని అతిథులు పేర్కొన్నారు. అండర్ 14కబడ్డీ మొదటి విజేత, అండర్ 17కబడ్డీ రెండవ విజేత, అండర్ 14వాలీబాల్ మొదటి విజేత అయినటువంటి సుధా టెక్నో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వెలుగుస్కూల్ ప్రిన్సిపాల్, వివిధ స్కూల్ నుంచి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

*దేవరుప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*
దేవరుప్పుల మండలం నల్లకుంట తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు సంతోష్ నానమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని శనివారం వారి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతోష్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లాసుందర్‌రాంరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్‌గౌడ్, చింత రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్‌నాయక్, మండల నాయకులు వంగ అర్జున్, ఏల సోమసుందర్, ఎస్టీసెల్ అధ్యక్షుడు గణేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**-దొంత ఇస్తారికి నివాళులు..:** దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన దొంత ఇస్తారి శనివారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి దయాకర్‌రావు ఆయన భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల, గ్రామ నాయకులు ఏల సోమసుందర్, సిలుపురం సోమయ్య పాల్గొన్నారు.



## రఘునాథపల్లి మండల కేంద్రంలో కార్డన్‌సెర్చ్


*రఘునాథపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



వరంగల్‌పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ బీమ్ శర్మ నేతృత్వంలో రఘునాథపల్లి మండలకేంద్రంలో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సైబర్‌నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా కార్యాలయం నుంచి ఫోన్‌చేసి ఓటీపీ అడిగితే ఎట్టిపరిస్థితుల్లో చెప్పకూడదని, అలా చెబితే బ్యాంకులో ఉన్న నగదు మొత్తం దోచుకుంటారని ఆయన అన్నారు. గుట్కా, గంజాయికి యువత దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్నిపత్రాలు కలిగి ఉండాలని, బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదాలు కొనితెచ్చుకోవదన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే వందకు డయల్‌చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలన్నారు. ఎవరైనా సబైర్‌నేరాలకు గురైతే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వేణు, ఎస్ఐలు నరేష్, శ్రావణ్, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాజమౌళి, హెడ్‌కానిస్టేబుల్ సయ్యద్ నాజర్, మాధవ్‌రావు, కానిస్టేబుళ్లు యుగంధర్, వీరేందర్, రాజుకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఆదర్శనగర్

*హసన్ పర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తిలోని ఆదర్శనగర్ కాలనీ గత పది రోజులుగా అంధకా రంలో కొట్టుమిట్లాడు తుంది. కాలనీవాసులు సోషల్ మీడియా ద్వారా అధికారుల దృష్టికి, స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, దున్నపోతు మీద వర్షం పడినంత చందంగా వ్యవహరించడం కాలనీవాసులకు తీవ్ర ఆగ్రహ వేషాలను కలిగిస్తుంది. సాయంత్రం నుండి తెల్లవారేసరికి చీకటిలో పనులు చేసుకోవడం చాలా కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ సైతం అదే కాలనీలో చీకటి సమయంలో సంచరిస్తూ, సమస్యను పట్టించుకోకపోవడం వారి దాటవేత తనానికి నిదర్శనంగా కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఆదర్శనగర్ కాలనీకే సమీపంలో పంట పొలాలు, చెరువు ఉండడంతో విచ్చలవిడిగా విషపురుగులు, పాములు సంచరిస్తున్నాయని, దీనితో కంటి నిండా నిద్రపోకుండా ఆవేదన అనుభవిస్తున్నామని వారి బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఇతర ప్రజా నాయకులు సమస్యపై స్పందించి, నిద్రపోతున్న విద్యుత్ అధికారులను తట్టి లేపి సమస్యను పరిష్కరిస్తారని ఆదర్శనగర్ ప్రజలు కోరుకుంటున్నారు.

## కోతకు గురైన రోడ్డు

**- అధికారులూ స్పందించరూ..**

*తరిగొప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రం నుంచి అబ్దుల్‌నాగారం గ్రామం వెళ్లే రోడ్డు కోతకు గురైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తరిగొప్పుల శివారు కల్వర్టు వద్ద రోడ్డుపక్కనే గుంతగా ఏర్పడి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదాన్ని గుర్తించి చుట్టుపక్కల రైతులు వారికి తోచిన ప్రమాద సూచికను ఏర్పాటు చేశారు. మండలకేంద్రం నుంచి అబ్దుల్‌నాగారం మీదుగా హన్మకొండకు నిత్యం ప్రయాణించే బస్సులు, వాహనదారలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలకు తిప్పలు మాత్రం తప్పడం లేదు. నాలుగుచక్రాల వాహనాలు వెళ్లుతున్న సమయంలో ప్రమాదం జరిగితే పెద్ద ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుందని, అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

నర్సంపే పట్టణంలోని పాకాల సెంటర్లో విశ్వ మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను నర్సంపేట దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు గౌరవ అతిథులుగా రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ ఎస్కె జావిద్, స్వేరో వ్యవస్థాపక సభ్యులు సదానందం హాజరై మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు అస్పృశత అంటరానితనం దోపిడీ విధానానికి వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు. జాషువా బాల్యం నుండి సమాజంలోని అంటరానితనం వలన ఎన్నో అవమానాలు చీత్కారాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్లో గుర్రం జషువా విగ్రహాన్ని ఏర్పరచిన వారిని గౌరవించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ



కార్యక్రమంలో దళిత రత్న దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ గుంటి వీరప్రకాష్ అధ్యతన వహించగా కో కన్వీనర్లు తడుగుల విజయ్, రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మినారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు హనుమకొండ ఆనంద్, బోయిని నారాయణ, దళిత రత్న అందే రవి, శ్రీకాంత్, మాదాసి బాబు, కరుణాకర్, కోడి భాస్కర్, అశోక్, రమేష్, విద్యార్థి నాయకులు సిద్దు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి లో....

:మండలంలోని మహ్మదా పురం హైస్కూల్‌లో కవికోకిల గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిం చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాళిదాస్ గుర్రం జాషువా గుర్చి వివరించారు. అనంతరం విద్యార్థులతో పాటలు, వ్యాసరచన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు మన్నెం బాబు, కవికోకిల గుర్రంజాషువ జీవిత చరిత్రను కవిత్వం గుర్చి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఊర్మిళ, ఇంద్రసేనారెడ్డి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎంఈవోను సన్మానించిన ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయులు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



నూతన మండల విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బైరి సరళను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం స్మానించారు. అనంతరం పలు విషయాలు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి శశిధర్, కే.సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాలలో వైద్య శిబిరం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



స్థానిక ముగ్గుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) వరంగల్ మెడికవేర్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జీఆర్‌బిఎస్, బిఎమ్ఐ, ఈసీజీ, బిసి, పల్స్ రేట్ వంటి మొదలగు పరీక్షలు నిర్వహించి వారికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు చెబుతూ వివరిస్తూ ఆహారంలోని మార్పులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరీక్షలు నిర్వహించామని మెడికవర్ డాక్టర్ నిహారిక తెలియజేశారు. కళాశాల మాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమారు 150 అధ్యాపకులు, 300 విద్యార్థులు టెస్ట్ జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస్ రావు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ హామీద పాషా, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ వరుణ్, డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్ పుణ్ణం చందర్, డాక్టర్ జావర్, డాక్టర్ విష్ణు, డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి, డాక్టర్ జి అనిల్ కుమార్, మెడికవర్ హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్ మాధురిమ, నీల వేణి, సందీప్, కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోనకల్ గ్రామంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం

*దుగ్గొండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని పోనకల్ గ్రామంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపివో శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు డబ్బాలు పడివేయకుండా ఒక ప్రదేశంలో పడవేయాలన్నారు. స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశామన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. స్టీలు పాత్రలను మాత్రమే వాడాలన్నారు. అనంతరం మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీటిని త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఇంటి చుట్టు గుంతలలో నీరు చేరకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-బీసీ సంఘం జిల్లా**

**నాయకులు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్**

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను పరిష్కరించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోందని, శనివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో గ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు అవసరమైన అంశాల కోసం భారత రాజ్యాంగాన్ని సవరించడానికి సిద్ధంగా ఉంటుందని కానీ, బీసీల అవసరం కోసం మాత్రం ఎప్పుడు సిద్ధంగా ఉండదు అని ప్రశ్నించారు. బీసీలు సామాజికంగా, విద్యాపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎటువంటి పరిష్కారం దిశగా చూసిన దాఖలాలు కనపడడం లేదని విమర్శించారు. రాజ్యాంగం ఆర్టికల్ 15(4), 15(5), 16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారే కానీ వెనుకబడిన తరగతులను ఎటువంటి సరైన న్యాయం జరుగుతుందా అనే విషయాన్ని ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస్ సూచించారు.

## గ్రామైక్య సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి

*ఖానాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



గ్రామైక్య సంఘాలు ఆర్థిక అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలని డీపీఎం దయాకర్ అన్నారు. చైతన్య మండల సమైక్య సర్వసభ సమావేశం మండల అధ్యక్షురాలు పోలోజు కవిత అధ్యక్షతన ఖానాపురం మండలం రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిపిఎం హాజరై మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సంఘాలు మండల సమైక్య ఆర్థికంగా బలోపేతం అవడం కోసం అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం కార్యదర్శి బండి జ్యోతి, కోశాధికారి పరుచూరి కృష్ణకుమారి, ఉపాధ్యక్షురాలు ఎర్రబెల్లి జానకి, సహకార దర్శి పులిగిల్ల ఉమా, మండల సమైక్య సిబ్బంది ఏపీఎం కందిక సుధాకర్, సీసీలు ఎండి సూరగాని బేగం, బొమ్మిడి కరుణ, నల్ల నర్సయ్య, అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యారాణి, కంప్యూటర్ ఆపరేటర్, ఏరుకొండ శ్రీను, వీవోల అధ్యక్షురాలు, వీవోఏలు కరుణ, శ్రీదేవి, సునీత, నీరజ, మంజుల, హంస తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



భగత్ సింగ్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొగిలిచెర్ల సందీప్, పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు కొమ్మురవి అన్నారు. నర్సంపేటలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతిని పురష్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలేజీ ప్రిన్సిపాల్ చింతకుంట్ల వెంకటయ్య హాజరయ్యారు. అనంతరం మొగిలిచెర్ల సందీప్, కొమ్ముక రవి మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులో దేశ స్వాతంత్రం కోసం ఊరికాంబాన్ని ముద్దాడిన గొప్ప మహనీయుడని అలాంటి మహనీయుని యొక్క జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకోవడం బాధాకరమన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో అందరికీ విద్యా ఉపాధి కలగాలని లక్ష్యంతో పోరాడుతామని తెలిపారు. భగత్ సింగ్ యొక్క అడుగుజాడల్లో మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ కాలేజీ అధ్యక్షులు జి.సాత్విక్, రాజు, వెంకటేశ్, మహేష్, రాణి, సమంత, మమత, సరిత, రాజేందర్, మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేపు విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

*నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఆధ్వర్యంలో రేపు నర్సంపేటలో విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు నల్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు తోట చంద్రయ్య, నాడెం సారయ్య, నారాయణరెడ్డి, మాదాసి కట్టయ్య, బోయినపల్లి అండాలమ్మ, కొండబత్తుల కొమురమ్మలకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పెండ్లి రామారావు, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కోడెం ఈశ్వరమూర్తి, గండి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ మహిళ జట్టు విజయం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో స్వచ్ఛత స్పోర్ట్స్ లీగ్ నాల్గవ తెలంగాణ ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ యూనిట్ అంతర్గత కళాశాల కబడ్డీ పోటీ నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి ప్రారంభించారు. కబడ్డీ పోటీలో నాలుగు కళాశాలలు పాల్గొన్నాయి. సీనియర్ డివిజన్ పురుషుల విభాగాలలో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్‌లో ఎల్‌బీ కళాశాలలపై విజయం సాధించారు. సీనియర్ వింగ్ మహిళా విభాగం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సమీప యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కేయూ పై ఫైనల్ లో విజయం సాధించారు. వీటితోపాటు రన్నింగ్, పుషప్స్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారులు, ఫ్లయింగ్ ఆఫీసర్ డా.బి.ప్రసాద్, లెఫ్టినెంట్ డా.ఎస్.స్వామి, జీసీఐ షీతల్, పీఐ స్టాఫ్ కిద్య, వందమంది ఎన్‌సీసీ కాడేట్స్ పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో బతుకమ్మ ఉత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



కేయూ అర్థశాస్త్ర విభాగంలో బతుకమ్మను పూలతోపేర్చి ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు పూలు కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని చాటారు. ఈకార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ విద్యాసాగర్, డా.సాంబశివరావు, డా.రాజేష్, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది రవి, విజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి విస్తృత పర్యటన

**-పలుకుటుంబాలకు పరామర్శ**

*రాయపర్తి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా పలు గ్రామాలైన పెరికెడు, కొత్తూరు, ఏకెతండాలలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా పెరికేడ్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బండికుమార్ కొద్దిరోజుల క్రితం గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న అతడి ఆరోగ్యపరిస్థితిని ఝాన్సీరెడ్డి అడిగి తెలుసుకున్నారు. అలేగా తేరాల రవీందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కొల్ల యాకయ్య ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బొమ్మెర దేవేందర్, హుస్సేన్‌ల సోదరుడు ఎల్లగౌడ్ ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు అప్పిడి నరసింహరావు ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితి అడిగి పార్టీలో కష్టపడే వారికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఏకె తండా జీపీలోని మాలోతు వ్యాఖ్య భార్య పద్మ, హలవత్ సుందర్ భార్య అమ్మి ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, పెరికెడ్‌గ్రామపార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, కొత్తూరు గ్రామ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, ఏకెతన గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ ఈర్య, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*




ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆర్ట్స్ కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ మొదలైన వేస్టేజ్‌ని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేకరించి మున్సిపల్ అధికారులకు అందచేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందలాంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్‌రహిత సమాజాన్ని నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతీ పౌరునికి ఉండాలని తెలిపారు. డా.సుంకరి శ్రీదేవి, డా.మాదాసి కనకయ్య, జె.చందులాల్, డా.డి.శ్రీనివాస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పీజీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో యూనివర్శిటీ పీజీ కళాశాల సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మను పేర్చి కళాశాల అధ్యాపకులు, విద్యార్థి నిలు ఆటపాటలతోఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాన్ని నిర్వహించి పువ్వులను పూచించాఉ. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.వరలక్ష్మీ, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అమరవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిరంజన్, మహిళా అధ్యాపకులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జయగిరి గౌడ సంఘంలో అవకతవకలు

**-సంఘం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న మాజీ ఎంపీటీసీ**

**-బ్యాంకు అకౌంట్ లేకుండా లావాదేవీలు**

**-నిలదీస్తే కుల బహిష్కరణ పేరుతో వేధింపులు**

**-భయాందోళనకు గురవుతున్న బాధితులు**

*హసన్ పర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:*

మండలంలోని జయగిరి గౌడ సంఘంలో అవకతవకలు జరిగాయని, మాజీ ఎంపీటీసీ సంఘ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బ్యాంకు అకౌంట్ లేకుండా లావాదేవీలు కొనసాగిస్తూ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారని, నిలదీసి అడిగితే కుల బహిష్కరణ పేరుతో కుల పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని జయగిరిలో గౌడ కుల సంఘంలో 250 మంది సభ్యులున్నారు. ఈ సంఘానికి గ్రామంలోనే సుమారుగా 18 ఎకరాల భూమి ఉంది. గత 40 సంవత్సరాలుగా కుల సభ్యులందరూ కలిసిమెలిసి సంఘం కార్యకలాపాలు కొనసాగించారు. సంఘంలో ఎటువంటి అవకతవకలు లేకుండా సజావుగా కొనసాగింది. అయితే ఈ క్రమంలోనే ఇదే గ్రామానికి చెందిన గౌడ కుల సభ్యుడు, మాజీ ఎంపీటీసీ తన పార్టీ అధికారంలో ఉండగా జయగిరి బస్టాండులో ఆటో స్టాండు సమీపంలో కులానికి చెందిన 100 చ.గ.ల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ప్రస్తుతం భమ్ముల రేట్లు ఆకాశాన్నంటడంతో కొంత మంది కన్ను ఆ భూమిపై పడింది. ఈ క్రమంలోనే మాజీ ఎంపీటీసీ కొంత మంది కుల పెద్దలను మచ్చిక చేసుకొని కులాచిని చెందిన భూమిని అక్రమంగా తాను కొనుగోలు చేసినదాని కంటే 20 చ.గ.ల స్థలాన్ని అదనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గాను కుల పెద్దలు పంజాల సాంబరాజు, మోటపోతుల రాజులు ఇతర కమిటీ సభ్యులు వత్తాసు పలుకుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కోట్లలో లావాదేవీలు జరుగుతునప్పటికీ ఈ సంఘం కనీసం బ్యాంకు అకౌంట్ ప్రారంభించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుల పెద్దలు ఇప్పటి వరకు సరైన లెక్కలు చెప్పకుండా చిట్టీల పేరుతో మిత్తీల వ్యాపారం చేస్తూ సభ్యులకు కాకి లెక్కలు చేప్తూ సంఘం సభ్యుల సొమ్మును కొంతమంది స్వార్ధానికి వాడుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని వాపోతున్నారు. లెక్కలు చెప్పాలని, కుల పెద్దలను నిలదీసిన సభ్యులను కుల బహిస్కరణ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత కుల సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గీత కార్మిక సంఘం శాఖ జిల్లా అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సంఘం సభ్యుల సొత్తును కాపాడాలని కోరుతున్నారు.

# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## పవర్ లిఫ్టింగ్‌లో శ్వేతకు సిల్వర్ మెడల్

*భూపాలపల్లి, సెప్టెంబర్28, ప్రభాతవార్త*



కోలిండియాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో భూపాలపల్లి ఏరియాకు చెందిన స్టాఫ్‌నర్స్ బి శ్వేత సిల్వర్ మెడల్ సాధించింది. ఈనెల 27న ఒరిస్సాలోని ఎంసిఎల్‌లో జరిగిన పోటీలలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో 69 కేజీల విభాగంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రిలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న బి శ్వేత సిల్వర్ మెడల్ సాధించారు. అదే విధంగా 52 కేజీల విభాగంలో కేటికే 5వ గనికి చెందిన బదిలీ వర్కర్ కే శ్రీలేఖ సిల్వర్ మెడల్ సాధించారు. కేటికే 5వ గనికి చెందిన డి అనూష 76 కేజీల విభాగంలో డి అనూష బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలను ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, టీం మేనేజర్ శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు అభినందించారు. కోలిండియా స్థాయి పతకాలను సాధించిన సింగరేణి క్రీడాకారులను ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ నాయకులు పి రాజేందర్, వేణుగోపాల్‌యాదవ్, రత్నం సమ్మిరెడ్డి తదితరులు అభినందించారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

**జాతీయ లోక్ అధాలత్‌లో కేసుల పరిష్కారం**

*భూపాలపల్లి, సెప్టెంబర్28, ప్రభాతవార్త*

రాజీ మార్గమే రాజా మార్గం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆద్వర్యంలో శనివారం జాతీయ లోక్ అధాలత్ నిర్వహించగా ద్వేష బావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గంలో అలవాటు చేసుకోవాలని అన్నారు. దాంతో విలువైన సమయం డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీస్‌స్టేషన్, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్ రాంచంద్రారావు, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జీ అఖిల, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, ఓఎస్డీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు, బెంచ్ మెంబర్లు లతీఫ్, రజనీకాంత్, సంగం రవీందర్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రోత్ మేళ పోషణ మాస ఉత్సవాలు

*టేకుమట్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి అంగన్వాడి సెంటర్‌లోశనివారం ఘనంగా గోత్ మేళ పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ స్వప్న ఆధ్వర్యంలో పోషణ్ మాస కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ ఆఫీసర్స్‌లు హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మట్లాడుతూ గర్భిణీ బాలింతలు, కిశోర బాలికలు పోషణ లోపం లేకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలి, రక్తహీనత లేకుండా చూసుకోవాలని వారికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, సునిత ఆశవర్కర్, ఆయాలు సౌందర్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎండీ నబీ, వెంకటశర్లు గర్భిణీ బాలింతలు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజామార్గం

## -సీనియర్ సివిల్ జడ్జి సురేష్

మహబూబాబాద్, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేసుకోవడం వలన ఇరుపక్షాలు గెలిచినట్లేనని రాజీ మార్గమే రాజామార్గం అని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడగలిగే క్రిమినల్, సవిల్, భూతగాదా, వాహన ప్రమాదాలు, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు, చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరి, ట్రాఫిక్ ఈచలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబందిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకొని కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, పద్మాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, క్రాంతికుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

కాగా లోక్‌అదాలత్‌లో పరిష్కారం అయిన కేసులు:

| | | | |
|---|---|---|---|
| బ్యాంక్ కేసులు | **83** | వాహన ప్రమాధ కేసులు | **15** |
| టెలిఫోన్ కేసులు | **14** | మనోర్తి కేసులు | **3** |
| సైబర్ కేసులు | **24** | గృహహింస కేసులు | **3** |
| పిట్టి కేసులు | **649** | సివిల్ కేసులు | **5** |
| విద్యుత్ చోరి | **269** | క్రిమినల్ కేసులు | **715** |

జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1780కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు.

# మరిపెడ ఎంఈవోగా అనితాదేవి

మరిపెడ, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



మండల విద్యాశాఖ అధికారిగా గాదె అనితాదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని తానంచర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ హెచ్.ఎంగా విధులు నిర్వహించిన అనితాదేవి నూతన ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంఈవోగా ఉన్న పూల్‌చంద్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలింగా ఉన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. ఉపాద్యాయులపై నమ్మకం కలిగే విధంగా పిల్లలకు విద్యాబోధన చేయాలని తెలిపారు. పిఆర్టీయు నాయకులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల గోదాంపై దాడులు

మరిపెడ, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):

మున్సిపాలిటి కేంద్రంలోని ఎంఎల్ఎస్ గోదాంపై రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అధికారులు శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. రిజిస్టర్‌లను క్షున్నంగా పరిశీలించగా రిజిస్టర్‌లో ఉన్న స్టాక్, గోదాంలో ఉన్న స్టాక్‌లో కొంత తేడా ఉన్నట్లు తేలింది. ఈ దాడుల్లో సుమారు 21క్వింటాల బియ్యం గోదాంలో అదనంగా ఉన్నట్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలి

కురవి, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నల్లెల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. 2లక్షల రుణమాఫీపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులకు అందుబాటులో ఉంటూ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీరోలు మండల నాయకులు సుధాకర్, మలిశెట్టి వేణు, మహేష్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కాగా నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న మృతిచెందగా ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బాలగాని శ్రీనివాస్‌గౌడ్, బాదే వీరభద్రం, బండి మల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఆటో డిసిఎం ఢీ

## -వ్యక్తికి తీవ్ర గాయాలు

కురవి, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



ఆటో, డిసిఎం ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ నుండి కురవికి ప్రయాణికులతో వెళ్తున్న మొద్దులగూడెం గ్రామం రాందాస్‌కు చెందిన అప్పి ఆటో కురవి చెరువు వద్దకు చేరుకోగానే మరిపెడ నుండి మహబూబాబాద్‌కు వెళ్తున్న డిసిఎం లారీని ఓవర్‌టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న కురవి మండలకేంద్రానికి చెందిన బెస్త వెంకటయ్య తల పగులడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉందని చెప్పినట్లు సమాచారం.కాగా ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.

# నాణ్యమైన ఎరువులను విక్రయించాలి

కురవి, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని మరిపెడ సహాయ వ్యవసాయ సంచాలకులు వి.విజయ చంద్ర అన్నారు. శనివారం కురవి మండలకేంద్రంతో పాటు రాజోలు, బలపాల గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఆధార్‌కార్డు ద్వారా మాత్రమే మందులు విక్రయించాలన్నారు. ఎరువుల స్టాక్ రాగానే ఈ పొస్ మిషన్‌లో పొందుపర్చి మిషన్ ద్వారానే విక్రయాలు జరుపాలన్నారు. దుకాణాల్లో ధరల పట్టిక, స్టాక్ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. పురుగుమందులకు సంబందించిన పిసిలను, ఎరువులకు సంబందించిన ఒ ఫామ్‌లను లైసెన్స్‌నందు జతపర్చుకోవాలని సూచించారు. అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కురవి వ్యవసాయ అధికారి జి.నర్సింహరావు ఉన్నారు.

# విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతి

మరిపెడ, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతిచెందిన సంఘటన మండలంలోని మూలమర్రితండా శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం చోటుచేసుకుంది. బాధిత కౌలురైతు భూక్య బిచ్చ కథనం ప్రకారం వ్యవసాయ పనుల నిమిత్తం కాడెద్దులను తీసుకెళ్తున్న క్రమంలో డొంకదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ తీగకు ఎదులు తగులడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాయి. వాటి విలు 1లక్షా 50వేలు ఉంటుందని వ్యవసాయం చేసే అదును సమయంలో ఎద్దులను కోల్పోవడం తమకు చేయి విరిగినట్లైందని కౌలురైతు దంపతులు బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# డిజిటల్ మీడియా జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిజిటల్ మీడియా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు. శనివారం స్తానిక విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చందా శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంజెయు జిల్లా నాయకులు మాదాసు మహేష్, మధు, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేతన గ్లోబల్ ఫౌండేషన్‌కు సేవా రంగంలో అవార్డు

బయ్యారం, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):



గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సంస్కృతి విభాగం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవికుమార్ సామాజిక సేవలో భాగంగా ప్రతిష్టాత్మకమైన ఎక్స్‌లెన్స్ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే దూదిపాళ్ల నరేంద్రకుమార్ అందించినట్లు చేతన ఫౌండేషన్ వెనిగళ్ల అనిల్‌కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో ఇండియా, అమెరికా వంటి దేశాల్లో ఫౌండేషన్ చేసిన సేవలకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ అధ్యక్షుడు కృష్ణ లామ్ పాల్గొన్నారు.

# గేదెలు, కోళ్ల పెంపకంపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్28,(ప్రభాతవార్త):

ప్రజలు వివిధ రకాలైన వ్యాపార రంగాలపై దృష్టిపెట్టాలని డిఆర్‌డిఏ పిడి హెచ్‌వో కిరణ్ అన్నారు. శనివారం మహాలక్ష్మి మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో లబ్ధిదారులకు పాడిగేదెలు, నాటుకోళ్లు, పెరటి కోళ్ళ పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఏపిఎం తిలక్, పశువైద్యాధికారి అశోక్, శ్రీనిధి ఆర్.ఎం మధుసూదన్, డిపిఎం రాజు, అన్ని గ్రామాల లబ్ధిదారుల సంఘం సభ్యులు, వివోఎస్, ఎంఎస్‌ఎ, సిసిలు తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో విద్యనుపూర్తి చేసి సమాజం గర్వించేటట్టు ఎదగాలి

గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:

అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందించే విద్యను క్రమశిక్షణతో అందిపుచ్చుకొని, ముందస్తుగా ప్రణాళికతో విద్యను పూర్తి చేసి, విద్యతో పాటు సమాజసేవలో బాగస్వాములవుతూ సమాజం గర్వించేటట్లు ఎదగాలని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కలలు కనాలని వాటిని సాకారం చేసుకోవాలని, దేశం, సమాజం కోసం కృషిచేసిన జాతీయ




నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాలలో తోటి విద్యార్థుల పట్ల స్నేహభావంతో మెలగాలని, కన్న తల్లిదండ్రులను, విద్యనేర్పిన గురువులను, అధ్యాపకులను గౌరవించాలని, చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటిభారిన పడకుండా గట్టిపట్టుదలతో మెదలాలని, మహిళలు, బాలికల పట్ల మంచి అభిప్రాయం కలిగిఉండాలని, ర్యాగింగులకు పాల్పడరాదని, పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచిమార్కులు సంపాదించి కళాశాలకు గౌరవం నిలపాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెద్దలు ఎడ్ల అప్పయ్య, కళాశాల అధ్యాపకులు చాంప్ల, ప్రసాదరావు, వేముల రవీందర్, జోగ్యానాయక్, గొడుగు సోమన్న, నాగేశ్వరావు, డా.యు. శ్రీనివాస్, రాంబాబు, సుజాత, స్రవంతి, సంధ్య, లక్మాలాల్, నాన్‌టీచింగ్ సిబ్బంది అంబేద్కర్, సత్యనారాయణ, విద్యార్థులు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## జివో నెం 25ను సవరించాలి : డిటిఎఫ్

నెల్లికుదురు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



విద్యావ్యవస్థలోని జివో నెం 25ను సవరించి,ప్రతి తరగతి గదికి ఉపాద్యాయులు ఉండేలా చర్యలు తీసుకొవాలని డిటిఎఫ్ జిల్లా అద్యక్షులు నెల్లుట్ల బాస్కర్ అన్నారు.శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో డిటిఎఫ్ మండల అద్యక్షులు రాజుతో కలిసి డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్న డిఏలను సిఆర్పి నివేదిక ఆదరంగా వెంటనే విడుదల చేయాలని,మోడల్‌స్కూల్ ఉపాద్యాయులు 010 ఉపపద్దు కింద వేతనాలు చెల్లించాలని,హెల్తు కార్డులు,ప్రమోషన్లు అందచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ యాదగిరి,నాయకులు జమ్మిలాల్,సంజీవరావు,ఎం సుధాకర్,కె కుమారస్వాయి,కడిఎం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలి

గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:



ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులందరికి అందేటట్టు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ సూచించారు. శనివారం స్థానిక సొసైటి గోదాం, షాపును అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువుల స్టాక్, స్టాక్‌రిజిష్టర్లను, ఈపాస్ మిషన్,లను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు ఎరువులను అందించేటప్పుడు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని, సంబందిత బిల్లుపై రైతు సంతకం తీసుకోవాలన్నారు. స్టాక్‌రిజిష్టర్లలో స్టాకు వివరాలు, గోదాం స్టాక్, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ వివరాలకు సరిపోవాలన్నారు. స్టాక్ వివరాలు ప్రతిరోజు వ్యవసాయ అధికారికి పంపాలని, నిబంధనల ప్రకారం ఎరువులు అమ్మకం చేపట్టాలని ఆదేశించారు. ఎరువుల వ్యాపారులు ఎరువుల లైసెన్స్‌లో ఓఫారం పొందుపరిచిన ఎరువులను మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. నాణ్యమైన ఎరువులు, ప్రభుత్వ అనుమతి పొందిన వాటినే రైతులకు అమ్మజూపాలని లేని యెడలా కటిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందరాదని, అవసరాలకు మించి రసాయన ఎరువులు వాడరాదని, వ్యవసాయ అధికారులు సూచన, సలహా మేరకు ఎరువులను వాడాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రాజ్యలక్ష్మి, తదితరులున్నారు.

## కళాకారుల కోసం విరాళాల సేకరణ

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో విరాళాల సేకరణ నిరుద్యోగ కళాకారులు నిర్వహించారు. శనివారం రోజున నిరుద్యోగ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు వెన్నముల వెంకటేష్ ఆధ్వర్యంలో నిరుద్యోగ కళాకారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వరద బాధితుల పేద నిరుద్యోగుల కళాకారుల కోసం విరాళాల సేకరణ ముల్కనూర్ బస్టాండ్‌లో ప్రారంభించి వాడ వాడలా పేద కళాకారులు తన పాటలతో నృత్యాలతో అలరిస్తూ ఖమ్మం జిల్లా తోటి పేద కళాకారులు తన పాటలతో నృత్యాలతో అలరిస్తూ ఖమ్మం జిల్లా తోటి పేద కళాకారుల కోసం ఆర్థికంగా సహాయం అందించాలని కృతనిశ్చయంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు గాజరాజు ప్రధాన కార్యదర్శి సిద్దమల్ల ప్రణీత ప్రచార కార్యదర్శి చిట్యాల ప్రశాంత్ కోశాధికారి మాడుగుల ప్రతాప్ కార్యవర్గ సభ్యులు గడిపే బిక్షపతి శశి వినయ్ మాడుగుల శశికుమార్ కుదురుపాక రాజమౌళితో ఎల్కతుర్తి కళాబృందం కళాకారులు పాల్గొన్నారు.

## 68వ ఎంసీఆర్సీ వార్షిక మహాసభ

### సంఘ సభ్యులకు 3 కోట్ల బోనస్ విడుదల

### రైతులకు వృద్ధాప్య పెన్షన్ పెంపు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ 68వ వార్షిక మహాసభ జరిగింది. శుక్రవారం రోజున 68వ వార్షిక మహాసభకు 5291 సభ్యులు హాజరుకాగా ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి హాజరై వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అలిగిరెడ్డి కాశీ విశ్వనాధ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సంఘం జిఎం వార్షిక నివేదిక చదివినానంతరం సంఘం అధ్యక్షులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం టు వచ్చిన లాభాలపై మూడు కోట్ల బోనస్‌ను ప్రకటించడం అయినదని ఏడు కోట్ల ఏడు లక్షల నికర లాభంతో సంఘం నడుస్తుందని అన్నారు. సంఘం సీనియర్ సభ్యులకు వృద్ధాప్య పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడమైందని రైతులు పండించే పంటపై సన్న రకాల ఆర్ఎన్ఆర్ బిపిటి క్వింటాకు 200 రూపాయలు పత్తి క్వింటాకు 300 రూపాయల బోనస్ లోకల్ దొడ్డు రకాలకు 100 రూపాయల బోనస్ సీడ్ దొడ్డు రకాలకు 125 రూపాయలు బోనస్ రూపేనా చెల్లించుటకు తీర్మానించడమైనది అన్నారు. 2014 నుండి సంఘం సభ్యులకు, కుటుంబ సభ్యులకు కంటి ఆపరేషన్లపై కోటి రూపాయల 87 లక్షల నిధులు ఖర్చు చేశామని ఈ సంవత్సరం 250 మందికి 15 లక్షల 47 వేల రూపాయలు సొంత నిధులతో ఖర్చు చేయడం అయిందని తెలిపారు. సంఘ సభ్యులు 160 మంది మరణించగా కోటి రూపాయల అప్పు మాఫీ చేసినట్టుగా సరాసరిగా ఒక్కరికి 1 లక్ష 50 వేల అప్పు మాఫీ జరిగిందని అన్నారు. మరణించిన 138 సభ్యుల దహన సంస్కారాలకు 26 లక్షలు నిధులు ఖర్చు చేసామని అన్నారు. సంఘ సభ్యుల పిల్లల ఉన్నత విద్య ప్రోత్సాహకంగా 2023-24 సంవత్సరం 13 లక్షల రూపాయలను అందించామని 16 సంవత్సరాల నుండి 1136 మంది పిల్లలకు 90 లక్షల రూపాయలు ప్రోత్సహకాలుగా అందించామని తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు 1000 రూపాయలకు వృద్ధాప్య పెన్షన్ పెంచడంతో పాటు మూడు కోట్ల బోనస్ ప్రకటించడంతో హర్షం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిఎం మార్పటిరామ్ రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు కడారి ఆదాంతో పాటు ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ సురేష్ కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిఈటి కొంరయ్య 12వ వర్ధంతి : జాతీయవాలిబాల్ కెప్టెన్


ఇనుగుర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ఎందరో క్రీడాకారులను జాతీయ వాలిబాల్‌కు అందించిన అత్యున్నత పిఈటి కొంరయ్య సేవలు మరువలేనివని జాతీయ వాలిబాల్ జట్టు కెప్టెన్ కన్నా వెంకటనారాయణ అన్నారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పిఈటి కొంరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళ్ళర్పించిన అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న,కందునూరి వెంకన్న,పిడి బొబ్బిలి వెంకన్న,కొమ్ము రాజేందర్,కన్నా సాంబయ్య,పరుపాటి రాజేందర్‌రెడ్డి, శీలం రాజిరెడ్డి,బేతుమల్ల చంద్రయ్య,తమ్మడపల్లి కుమార్,గండు నాగయ్య,గడ్డం శ్రీకాంత్,పాష,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దంతాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



వెలుగు ఐకేపి కార్యాలయంలో విఓఏలుగా విదులు నిర్వర్తిస్తున్న మండలంలోని 30మంది విఓఏలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని మండల సంఘం అధ్యక్షులు చిల్ల నిరంజన్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...చాలీచాలని వేతనాలతో గత 20సంవత్సరాలుగా ఇబ్బందులతోనే విదులు నిర్వరిస్తున్నప్పటికి ప్రస్తుతం కొన్ని నెలలుగా వేతనాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. మహిళా సంఘాల బలోపేతం కృషి చేస్తున్న విఓలకు ప్రభుత్వం స్పందించి వచ్చేది మహిళలకు సంబందించిన బతుకమ్మ పండుగ ఉన్నందున తక్షణమే పెండింగ్ వేతనాలు అందించాలని,పెరిగిన నిత్యవసర వస్తువుల ఖర్చులకు తగిన విదంగా రూ.26వేలు కనీసవేతనం అమలు చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం

కేసముద్రం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

కేసముద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ మండల కార్యాలయాన్ని శనివారం డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా గ్రామాల్లో పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతోనే పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి ఇంటిపై జరిగిన ఇడి దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు సామ సుధాకర్‌రెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, లింగాల నేతాజి, జన్ను కట్టయ్య,



ఇనుముల కరుణాకర్, కుమారస్వామి, రవి, కృష్ణమూర్తి, బాలునాయక్, మంజుల, రమాదేవి, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

కేసముద్రం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు తన మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసే విధంగా చూడాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం కేసముద్రం మండలశాఖ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా వ్యవహరిస్తున్న వేం నరేందర్‌రెడ్డిని వారు శనివారం కలిసి వినతిపత్రం అందజేసారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యంతో పాటు ఇళ్ల స్థలాల కేటాయించాలని, స్వతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహబూబాబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించిన కళాకారుడు తరాల సంపత్‌ను రేవంత్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. కాగా తమ వినతులకు నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వంతో మాట్లాడి హామీల అమలు



కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని మండలశాఖ అధ్యక్షుడు చాగంటి కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంకాల కట్టమల్లు, షేక్ ఖాదర్, దామరకొండ ప్రవీణ్, దస్రునాయక్, కన్నె యాకయ్య, హరీష్‌నాయక్, గందేసిరి సోమన్న, దండు శ్రీను, బండారి గోపి, పింగిలి శ్రీనివాస్, మోహన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ పాలకమండలి వ్యాపారులకు సహకరించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలకమండలి స్థానిక మార్కెట్ వ్యాపారులకు సహకరించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభుకిరణ్ విజ్ఞప్తి చేసారు. నూతనంగా ఎఎంసి చైర్మన్‌గా నియామకమైన గంట సంజీవరెడ్డిని వ్యాపారులు ఆయన స్వగ్రామమైన కల్వాలలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సహాయ సహకారాలతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యాపారులు శ్రీరాం కిరణ్, గార్లపాటి ప్రదీప్, కొడకండ్ల సంపత్‌రెడ్డి, కొత్తకొండ ఆకాష్, మచ్చిక అశోక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, ఒరుగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కల్వాల హైస్కూల్‌లో భగత్‌సింగ్ జయంతి

కేసముద్రం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్య పోరాటంలో పిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు భగత్‌సింగ్ జయంతిని మండలంలోని కల్వాల హైస్కూల్‌లో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని హెచ్‌ఎం బండారు నరేందర్ అన్నారు. మహనీయుల జీవిత చరిత్రల ద్వారా విద్యార్థులకు మార్గదర్శనం చేసే ఎన్నో విషయాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏకాంబరం, సదానందం, భజక్షపతి, నాగేందర్, బాలశౌరిరెడ్డి, రాజేంద్రచారి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ విరోచిత పోరాటలు ఆదర్శనీయం

ఆలేరు ప్రభాతవార్త:



భగత్ సింగ్ విరోచిత పోరాటాలు ఆదర్శనీయమని య యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు పురస్కరిం చుకొని శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తన చివరి శ్వాస వరకు ఉరి కుంభం ఎక్కించి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పేట 6వ వార్డు యూత్ అధ్యక్షులు పర్శి నరేష్, ముక్క వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



ఆలేరు ప్రభాతవార్త:

రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మండల పశు సంవర్ధక అధికారి చైతన్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ.. రేబిస్ ప్రాణాంతకర వ్యాధి అని అన్నారు. కుక్క కాటు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కుక్క కరిచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ, ప్రభాకర్ చారీ, ప్రిన్సిపల్ శ్రీశైలం రెడ్డి, కళాశాల సిబ్బంది బాలలక్ష్మి, చంద్రశేఖర్, వెంకటేష్, నవీన్ కుమార్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ ఉద్యోగిపై దాడిని ఖండిస్తున్నాం

కొత్తగూడ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ములుగు జిల్లా తాడ్వాయి అటవి శాఖ పరిదిలో దామర వాయి అటవి ప్రాంతంలో అర్థ రాత్రి భారి యంత్రాల సహాయంతో అక్రమంగా చెట్టును ఓనర్ సూరజ్ రెడ్డి అతని అనుచరులు అటవిని ధ్వంసం చేస్తూన్నారని సమాచారం రావడంతో విధి నిర్వహణలో అక్కడి కి వెళ్లి అడ్డుకోగా సోలం శరత్ పారెస్టు బీట్ అధికారి ఆదివాసీ ఉద్యోగి పై ఇనుప రాడ్‌తో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా కండిస్తుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఆదివాసీల పైన వలస గిరిజనేతరులు దాడులు ఎక్కువ అయ్యాయని నాగుర్ కర్నూల్, జైనూర్, పెనుబెల్లి, అశ్వరావుపేట లో ఇటీవల ఆదివాసీ మహిళాపై అత్యాచార ఘటన జరిగుతూనే ఉన్నాయని ఇలాంటి సంఘటనలు పునరావుతుం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కొత్తగూడ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన బట్టు సాంబయ్య గుండె పోటుతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు సాంబయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. మరియు శ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ ఆద్వర్యంలో అజ్మీరా రాజన్న భావ సాంబయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత నరేందర్, శిరబోయిన కళ్యాణ్, తోలెం అనంతారావు, పెద్దకాసు మల్లేష్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు నక్క నరేష్, ఎస్‌కె ఇస్మాయిల్, జాటోత్ రమేష్, చిన్న పెల్లి గణేష్, ఆవుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చర్లలో గుర్రం జాషువా జయంతి

గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ కవి గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక ప్రయోజనాన్ని కలిగించే కవిత్వాన్ని సమాజానికి అందించిన మహనీయుడు జాషువా అని కొనియాడారు. ఆయన 36 రచనల్లో గబ్బిలం రచన సర్వోత్తమమైనదని కీర్తించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, హెచ్‌ఎం ప్రభాకర్, మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, మేడ జగ్గయ్య పాల్గొన్నారు.



# గోసంగీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

## గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి ధనసరి సీతక్క



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** మండలంలోని చల్వాయి గ్రామంలో తెలంగాణ మంత్రివర్యులు దనసరి సీతక్క, సహాయ సహకారాలతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడికుల అశోక్ చొరవతో, చల్వాయి గ్రామంలో ఐదు లక్షలతో నూతనంగా నిర్మించనున్న గోసంగీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శనివారం నాడు గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటకృష్ణ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల ముందు చల్వాయి గ్రామంలోని గోసంగీ కుల సంఘాలనికి కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క కుల సంఘ భవనాన్ని మంజూరు చేశారని, అలాగే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా వెంటనే భవన నిర్మాణానికి భూమి పూజ కూడా చేశామని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం గోసంగీ కుల సంఘం భవనం మంజూరు చేసిన సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణ మూర్తి, హరిగ్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి, నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, గోసంగి కుల సంఘ సభ్యులు జన్నారపు రమేష్, గోద కనకయ్య, జన్నారపు సదానందం, మొండెద్దుల రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంచి భవిష్యత్‌కు విద్యార్థి చదువుపై దృష్టిసారించాలి

## విద్యార్థి దశ చాలా కీలకం

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** మంచి భవిష్యత్ ఉండాలంటే ప్రతీ విద్యార్థి చదువుపై వందశాతం దృష్టిసారించాలని, విద్యార్థి దశ చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ కాలేజీ పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలలో అనుభవం ఉన్న టీచర్లు, లెక్చరర్లు ఉంటారని, విద్యార్థులు ప్రతీ రోజు కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటే ప్రతీ పరీక్షలో మంచి మార్కులు వస్తాయని సూచించారు. వచ్చే పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, మీరు మంచిగా చదువుకుని ఉన్నతమైన స్థానంలో ఉంటే తల్లిదండ్రులు ఎప్పటికీ సంతోషంగా ఉంటారని తెలిపారు. జీవితంలో మంచిగా ఎదిగితే తల్లిదండ్రులకు ఎలాంటి కష్టం కలగుకుండా చూసుకోవచ్చునని విద్యార్థులకు తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 2977కేసుల పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ



**జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** జాతీయ లోక్ అదాలత్ ద్వారా మొత్తం 2977కేసులు పరిష్కారించడం జరిగిందని జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ తెలిపారు. శనివారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ జనగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితోపాటు డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్‌హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, మోటార్ యాక్సిడెంట్, ఎలక్ట్రికల్, ట్రాఫిక్, ఫ్యామిలీ, ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. మొత్తం సివిల్ కేసుల్లో 192 కేసులు పరిష్కరించగా, క్రిమినల్ కేసులు 958, ప్రి లిటిగేషన్ కేసులు 1827కేసులు మొత్తం 2977కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్‌సివిల్ జడ్జి సి.విక్రమ్ కేసులు పరిష్కరించుకున్న కక్షి దారులందరికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్రరుషి, పోలీస్‌డిపార్ట్‌మెంట్ అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, ఇన్సూరెన్స్ కంపెనీవారు, అడ్వకేట్లు, కక్షిదారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆదాయం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

## భువన్ యాప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై సమావేశం

## లెక్కతేలని 2979 అసెస్మెంట్‌ల దరఖాస్తుల సమావేశం



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** రెవెన్యూ అధికారుల ఆదాయ పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో భువన్ యాప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్‌ఐల వారీగా కేటాయించిన డివిజన్‌ల ప్రాతిపదికన భువన్ యాప్‌లో నమోదు చేసిన అసెస్మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల అసెస్మెంట్‌ల సమాచారం నమోదు చేయడం జరిగిందని, ఆ సమాచారానికి భువన్ యాప్‌లో నమోదు చేసిన సమాచారంతో సరిపోల్చుకుని చూడాలని ఆర్‌ఐలకు సూచించారు. భువన్ యాప్‌లో గల సమాచారం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అప్డేట్ చెందుతుందని ఈ విషయంపై ఆర్‌ఐలకు అవగాహన అవసరం అని ఏదైనా సమాచారాన్ని నవీకరించే క్రమంలో అందులో పేర్కొన్న విధంగా కాలమ్‌నసలో సమగ్ర సమాచారాన్ని పూరించాలని ప్రభుత్వం 2007లో అందజేసిన గెజిట్ ఉత్తర్వుల ప్రకారం నిబద్ధతతో అసెస్మెంట్‌ల సమాచారం నమోదు చేపట్టి రెవెన్యూ ఆదాయం పెంపుపై ఆర్‌ఐలు దృష్టి సారించాలని నమోదిత అసెస్మెంట్‌ల సమాచారాన్ని ఆర్‌ఐలు ర్యాండంగా క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేసి సిసిజితో పాటు భువన్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు జరిగిందో లేదో పరిశీలించాలని బల్దియా వ్యాప్తంగా 2979 అసెస్మెంట్‌ల దరఖాస్తుల సమాచారం భువన్ సిజిజికి సరిపోలం లేదని అన్నారు. సంబంధిత ఆర్‌ఐలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పిటిఎం నెంబర్ ద్వారా ధృవీకరణ జరిపి సంబంధిత ప్రాంత డిప్యూటీ కమిషనర్లచే ఎడిట్ జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. అనంతరం అప్డేడ్ ఫ్రొఫార్మాలో అసెస్మెంట్ సమాచారం నమోదు తీరును అధికారులు ఆర్‌ఐలకు దృశ్య మాధ్యమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్‌ఓలు యూసిపోద్దిన్, శ్రీనివాస్, షహజాది బేగం, ఐటి మేనేజర్ రమేష్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.

హన్మకొండ : హన్మకొండ టౌన్, ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364